





ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 19 ఆగస్టు 2026
పేజీలు : 8


# బీఆర్ఎస్ యుద్ధభేరి



**కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాలని నిరసన**

**ఆదిలాబాద్‌లో రామన్న, బోథ్‌లో జాదవ్ అనిల్ భారీ ర్యాలీ**

**నిర్మల్ జిల్లాలోనూ కొనసాగిన ధర్నాలు, ఆందోళనలు**

**ఆడబిడ్డల గోస తలుగుతుంది : మాజీ మంత్రి జోగు రామన్న**

ఆదిలాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కల్యాణలక్ష్మి-షాదీముబారక్ పథకంపై హైకోర్టు స్టే విధించిందని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మహిళలతో కలిసి యుద్ధభేరి మోగించాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకోలు, ర్యాలీలు, ధర్నాలు, నిరసనలు నిర్వహించారు. ఆదిలాబాద్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, ఇచ్చోడలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు డప్పు చప్పుళ్లు, జెండాలు, ప్లకార్డులు ప్రదర్శించి నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడలో బీఆర్ఎస్ నాయకులు వేలాది మందితో జెండాలు, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.






## విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకుంటూ, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బాసర ఐఐఐటీలోని సమావేశ మందిరంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేష న్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటి) హైదరాబాద్ భాగస్వామ్యం తో నిర్వహించిన సెమికండక్టర్ డిజైన్ లపై ఐదు రోజుల ప్రత్యేక వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## సాగునీటి అవసరాలకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



లోటు వర్షపాతం నేపథ్యంలో తక్కువ నీటి అవసరమున్న పంటలపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

# సీఎంపీఎఫ్ఓ కమిషనర్‌గా గోపాల్ సింగ్‌కు అదనపు బాధ్యతలు

**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ), రాంచీ కమిషనర్ పదవికి గోపాల్ సింగ్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ జారీ చేసిన అధికారిక కార్యాలయ మెమోరాండంలో పేర్కొంది. ప్రస్తుతం బొగ్గు మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న గోపాల్ సింగ్, 2026 ఆగస్టు 17 నుంచి సీఎంపీఎఫ్ఓ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించను న్నారు. సీఎంపీఎఫ్ఓ కమిషనర్ పదవికి నియమిత నియామకం జరిగే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ రెండింటిలో ఏది ముందైతే అప్పటివరకు గోపాల్ సింగ్ అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ సంజీవ్ రంజన్ సంతకంతో కార్యాలయ మెమోరాండం జారీ అయింది. ఈ ఉత్తర్వుల ప్రతులను బొగ్గు శాఖ మంత్రి, సహాయ మంత్రి, సంబంధిత ఉన్నతాధికారులతో పాటు కోల్ ఇండియా లిమిటెడ్, ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కోల్ ఇండియాకు చెందిన వివిధ




అనుబంధ సంస్థల సీఎండీలకు పంపించారు. దేశంలోని బొగ్గు గనుల కార్మికుల ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ తదితర సామాజిక భద్రతా అంశాలతో సీఎంపీఎఫ్ఓ కీలకంగా సంబంధం కలిగి ఉన్న నేపథ్యంలో, కమిషనర్‌గా గోపాల్ సింగ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కులగణనపై మీ చిత్తశుద్ధి ఏది మోదీ సార్....?

**శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టి బీసీలకు న్యాయం చేయాలి**

**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్**

**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మెజారిటీగా ఉన్న బీసీ వర్గాల ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కులగణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి అవలంబించాలని డిమాండ్ చేశారు. కులగణన ద్వారా దేశంలోని వివిధ సామాజిక వర్గాల వాస్తవ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు వెలుగు లోకి వస్తాయని, ఆ గణాంకాల ఆధారంగా విద్య, ఉద్యోగాలు, రాజకీ య ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల్లో బీసీలకు న్యాయమైన వాటా కల్పించేలా ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలని అన్నారు. 2011లో నిర్వహించిన సామాజిక--ఆర్థిక కుల సర్వేలో కుల వివ రాల నమోదుకు ఓపెన్ విధానం కారణంగా అనేక ఉపకు లాలు, ఇంటిపేర్లు, ప్రాంతీయ పేర్లు వేర్వేరుగా నమోదైన సమస్యలు తలెత్తా యని నరెడ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాంటి లోపాలు మళ్లీ పునరా వృతం కాకుండా 2027 జనగణనలో కులాల నమోదుకు శాస్త్రీయ మైన, ప్రామాణికమైన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబించాల్సి న అవసరం ఉందన్నారు. ప్రతి కులానికి ప్రత్యేక గుర్తింపు కోడ్ లేదా ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించి, ఒకే కులానికి ఉన్న వివిధ పేర్లు, మారుపేర్లు, ఉపపేర్లను శాస్త్రీయంగా ఒకే కేటగిరీలోకి తీసుకురావాలని సూచించారు. అప్పుడు మాత్రమే భవిష్యత్‌లో కోర్టులు, ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు విశ్వసించగలిగే ప్రామా ణిక గణాంకాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. బీహార్, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన కుల సర్వేలలో కులాలకు కోడ్ నంబర్లు కేటాయించి సమాచారం సేకరించిన విధానం దేశానికి ఒక నమూ నాగా నిలిచిందని, అలాంటి శాస్త్రీయ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. కులగణనపై కేంద్ర ప్రభుత్వం గతంలో వ్యతిరేక వైఖరి అవలంబించినప్పటికీ, దేశవ్యాప్తంగా బీసీ సంఘాలు, సామాజికవేత్తలు, ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ల నేపథ్యంలో కులగణన చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవడం స్వాగతించదగ్గ విషయమన్నారు. అయితే కులగణన నిర్వహించడం మాత్రమే కాకుండా అది తప్పులులేని విధంగా, శాస్త్రీయ పద్ధతిలో జరగడం



అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. దేశంలో బీసీల జనాభా ఎంత, వారి సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితి ఏమిటి, ప్రభుత్వ వనరులు, ఉద్యోగాలు, విద్యా అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యంలో వారికి ఎంత వాటా లభిస్తోంది అనే ప్రశ్నలకు సరైన సమాధానాలు రావాలంటే కులగణన గణాంకాలు ఖచ్చితంగా ఉండాలని అన్నారు. కేవలం ఓపెన్ కాలమ్‌లో వ్యక్తులు తమ కులాన్ని పేర్కొనే విధానంతో గతంలో ఎదురైన సమస్యలు మళ్లీ తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు కులాల జాబితా, కోడింగ్ విధానం, మారుపేర్ల సమీకరణ వంటి శాస్త్రీయ విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు."పందేళ్ల తర్వాత దేశంలో కులగణనకు అవకాశం వచ్చింది. స్వతంత్ర భారతదేశంలో జరుగుతున్న ఈ కులగణన భవిష్యత్ తరాలకు ఉపయోగపడే చారిత్రక పత్రంగా నిలవాలి. తప్పులున్న గణాంకాలు కాకుండా, కోర్టులు మరియు ప్రభుత్వాలు గుర్తించగలిగే ప్రామాణిక గణాంకాలు అందించాలి" అని నరెడ్ల శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ సంఘాలు, సామాజికవేత్తలు, నిపుణులతో చర్చించి కులగణనలో అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, ప్రతి కులానికి శాస్త్రీయంగా కోడ్ కేటాయించి ఒకే కులానికి ఉన్న అన్ని మారుపేర్లను సమీకరించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం సామాజిక న్యాయం, హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ఖచ్చితమైన కులగణన గణాం కాలు పునాదిగా మారాలని, బీసీల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం ఇకనైనా గౌరవించాలని బీసీ సమాజ్ తరఫున నరెడ్ల శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు బొలిశెట్టి లక్ష్మణ్, సీనియర్ నాయకులు రంగు రాజేశం, బీసీ సమాజ్ నాయకులు ఎండి లతీఫ్, గుండ్ల లక్ష్మణ్, మెంతాల సంతోష్, గందె శ్రీ తిరుపతి, ఎండి షఫీ, పల్లపు శ్రీనివాస్, మదపల్లి రమేష్, బండి రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, చంద్రగిరి చంద్రమౌళి, చిలువుల రవి, చిన్న మహేష్, శ్రీరాముల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి ఉత్పాదక పెంపుపై రైతులకు అవగాహన కల్పించిన ఏవో

**జన్నారం,ఆగస్ట్18(ప్రజాజ్యోతి)** జన్నా రం మండలం ధర్మారం గ్రామంలో మంగళవారం రోజున పత్తి ఉత్పాదక పెంపుపై మండల వ్యవసాయ అధి కారి వీరన్న రైతులకు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంఏవో వీరన్న మాట్లాడుతూ పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, సరైన ఎరువుల వినియోగం,



సమగ్ర సస్యరక్షణ చర్యలు మరియు పంట యజమాన్య పద్ధతుల పై రైతులకు వివరించారు. పత్తి ఉత్పాదక పెంపు, పంటలో సమతుల్య ఎరువుల వినియోగం మరియు శాస్త్రీయ సాగు పద్ధతు లపై రైతులకు సూచనలు చేశారు. పత్తిలో అధిక దిగుబడితోపాటు నాణ్యమైన పత్తి ఉత్పత్తి సాధించేందుకు ప్రభుత్వం సూచించిన సాంకేతిక పద్ధతులను రైతులు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లవన్ కృష్ణ, రైతులు పాల్గొన్నారు

## రైస్ మిల్లుల బకాయిలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**





**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** జిల్లాలోని రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. మంగళవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అదన పు కలెక్టర్ ఛాంబర్‌లో బి సెక్షన్ పర్యవేక్షకులు మధుసూదన్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి సంబంధిత మండలాల తహసిల్దార్లు, అధికారులతో రైస్ మిల్లుల నుంచి ప్రభు త్వానికి రావాల్సిన బకాయిల వసూళ్లపై సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా రెవెన్యూ రికవరీ యాక్ట్ నిబంధ నలు, బకాయిల వసూళ్లకు అనుసరించాల్సిన విధివిధానాలు, మిల్లుల వారీగా పెండింగ్‌లో ఉన్న బకాయిల మొత్తాలపై రీకన్సిలియేషన్, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమగ్రం గా చర్చించారు. ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను పూర్తి స్థాయిలో గుర్తించి, సంబంధిత రికార్డులను పరిశీలించి, నిబంధ నల ప్రకారం వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. కోర్టు కేసులకు సంబంధించిన అంశాల్లో నిబంధనల మేరకు అవసర మైన చర్యలు చేపట్టి, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి టీసీ నిలిపివేతపై నిమ్స్ కళాశాల యాజమాన్యంపై ప్రజాసంఘాల ఆగ్రహం

**ఫీజుల పేరుతో విద్యార్థి భవిష్యత్తుతో చెలగాటం తగదు..**

**నిమ్స్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**ప్రజాసంఘాల డిమాండ్**




**మంచిర్యాల, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** విద్యార్థికి టీసీ, ఇతర విద్యా ధ్రువపత్రాలు ఇవ్వకుండా ఫీజుల పేరుతో జాప్యం చేస్తున్న నిమ్స్ కళాశాల యాజమాన్యం మొండి వైఖరిని ప్రజాసంఘాల ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తును డబ్బుతో ముడిపెట్టి విద్యను వ్యాపారంగా మార్చడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిమ్స్ కళాశాలలో మొదటి సంవత్సరం చదివిన శ్రీపతి పవన్ చంద్ర రెండో సంవత్సరం మరో కళాశాలలో చేరేందుకు టీసీ కోసం తల్లిదండ్రులతో కలిసి పలుమార్లు కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించినప్పటికీ మూడు నెలలుగా కాలయాపన చేశారని ప్రజాసంఘాలు ఆరోపించాయి. చివరకు రెండో సంవత్సరం ఫీజు చెల్లిస్తేనే టీసీ ఇస్తామని యాజమాన్యం చెప్పిందని, చదవని రెండో సంవత్సరం ఫీజు ఎలా చెల్లించాలని ప్రశ్నించగా మొదటి సంవత్సరం మాట్లాడుకున్న ఫీజు కంటే అధికంగా చెల్లించాలని డిమాండ్ చేశారని తెలిపారు. ఈ విషయమై విద్యార్థి జిల్లా విద్యాశాఖ అధికారిని కలవగా, కళాశాల యాజమాన్యానికి ఫోన్ చేసి టీసీ, సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశించినప్పటికీ యాజమాన్యం పట్టించుకోలేదని పేర్కొన్నారు. తమకు శ్రీనివాసరాజు చెప్పితేనే టీసీ ఇస్తామని, అధికారులు, కలెక్టర్ చెప్పినా ఇవ్వబోమని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఆరోపించారు. కళాశాల చైర్మన్ శ్రీనివాసరాజును కలిసేందుకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదని, చివరకు కలిసినప్పుడు 'నన్ను ఎవరు ఏం చేయగలరు' అన్న ధోరణిలో మాట్లాడారని ప్రజాసంఘాల ప్రతినిధులు ఆరోపించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించగా, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడినట్లు తెలిపారు. విద్యార్థి టీసీని నిలిపివేసే అధికారం ఎవరికీ లేదని, ఫీజుల అంశాన్ని తల్లిదండ్రులతో మాట్లాడుకోవాలని, టీసీ ఇవ్వకుండా అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలను కూడా యాజమాన్యానికి వివరించినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రిన్సిపాల్ శైలజ విద్యార్థి ప్రాణాలకు సంబంధించిన అంశాన్ని సైతం తేలికగా తీసుకునే విధంగా మాట్లాడటం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు విద్యార్థి టీసీ, సర్టిఫికెట్లు నిలిపివేయడం అతని భవిష్యత్తును దెబ్బతీయడమేనని, ప్రభుత్వ అధికారులు ఆదేశించినా యాజమాన్యం పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజాసంఘాలు మండిపడ్డాయి. నిమ్స్ యాజమాన్యం, కరస్పాండెంట్ శ్రీనివాసరాజుపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థి శ్రీపతి పవన్ చంద్రకు వెంటనే టీసీతో పాటు అవసరమైన అన్ని సర్టిఫికెట్లు అందించాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఈ అన్యాయాన్ని ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామికవాదులు, అన్ని ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించి విద్యార్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు స్త్రీ విముక్తి రాష్ట్ర సహ కన్వీనర్ లావణ్య, పౌర హక్కుల సంఘం పూర్వ నాయకులు శ్రీపతి రాజగోపాల్, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి పోషమల్ల, తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవి సత్యం, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సమ్ము రాజన్న, ఎస్ఆర్‌పీ కార్యదర్శి గుంపుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల 'మారు పేర్ల' సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలి

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థను, అందులో పనిచేస్తున్న కార్మికులను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న 'మారు పేర్ల' సమస్యకు తక్షణమే పరిష్కారం చూపి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మారు పేర్ల సమస్యపై ఇప్పటికే పలుమార్లు కేంద్ర విద్యుత్ శాఖ, ఆర్థిక శాఖలకు లేఖలు రాయడం తో పాటు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఎంపీ తెలిపారు. సింగరేణి యాజమాన్యానికి సైతం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. కోర్టు కేసులు ఉన్నాయంటూ సమస్యను పక్కదారి పట్టించడం సరికాదని వంశీకృష్ణ అన్నారు. కార్మికులు అనేకసార్లు ధర్నాలు, నిరసనలు, వినతిపత్రాల ద్వారా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని, వారికి న్యాయం జరిగేలా తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్మికుల చెమటతోనే దేశానికి వెలుగు అని అన్నారు .సింగరేణి కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బొగ్గును వెలికితీస్తూ దేశానికి వెలుగునిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. అలాంటి కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. సింగరేణి సంస్థ కోసం స్వర్గీయ కాకా వెంకటస్వామి అనేక పోరాటాలు చేశారని, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల కష్టం, సేవలను విస్మరించి కేవలం అధికారుల నిర్ణయాలతో సంస్థను నడపడం సరైన విధానం కాదని వంశీకృష్ణ అన్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో సింగరేణికే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంద న్నారు. కార్మికుల బాధలను పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ దేశానికి ఎంతో కీలకమైనదని, "సింగరేణి నడిస్తేనే ఈ దేశానికి వెలుగు" అని ఎంపీ పేర్కొన్నారు. కార్మికులు కోరుతున్న మారు పేర్ల సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మరోసారి కోరారు. జై హింద్! జై తెలంగాణ! జై సింగరేణి! అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.

# కులగణనను కేంద్ర ప్రభుత్వం శాస్త్రీయంగా నిర్వహించాలి



## మంచిర్యాల జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి సభ

**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఆధిపత్య వర్గాల దోపిడిని ఎదిరించడం కోసం 300 యేళ్ల క్రితమే ఉద్యమించిన బహుజన యోధుడు సర్వాయి పాపన్న స్ఫూర్తితో నేటి బీసీ వర్గాలు ఉద్యమించాలని బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. రోజున సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సభను మంచిర్యాలలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడారు . బహుజన కులాలను ఏకం చేసి, భూస్వాముల గడీలపై దాడి చేసిన పాపన్న స్ఫూర్తితో నేటికాలపు మనువాదాన్ని ఓడిద్దామని వారు పిలుపునిచ్చారు. బహుజన ఐక్యత నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. కులగణనను కేంద్ర ప్రభుత్వం శాస్త్రీయంగా నిర్వహించాలని కోరారు. తప్పులున్న గణాంకాలు కాకుండా, కోర్టులు గుర్తించగలిగే ప్రామాణిక గణాంకాలు అందించాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ సంఘాలు, సామాజికవేత్తలు, నిపుణులతో చర్చించి కులగణనలో అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి కులానికి శాస్త్రీయంగా కోడ్ కేటాయించి, ఒకే కులానికి ఉన్న అన్ని మారుపేర్లను సమీకరించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం సామాజిక న్యాయం, హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ఖచ్చితమైన కులగణన గణాంకాలు పునాదిగా మారాలని, బీసీల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు బొలిశెట్టి లక్ష్మణ్, సీనియర్ నాయకులు అన్నం రమేష్, శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ లతీఫ్,చంద్రగిరి చంద్రమౌళి, మదపల్లి రమేష్, చిలువుల రవి, గండె శ్రీ తిరుపతి, చిన్న మహేష్, శ్రీరాముల సతీష్, పల్లపు శ్రీను, ఎండి షఫీ, గుండ్ల లక్ష్మణ్,జ? వెంక్యాల సంతోష్ తదితరులు

# సాగునీటి అవసరాలకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

లోటు వర్షపాతం నేపథ్యంలో తక్కువ నీటి అవసరమున్న పంటలపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావం, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న లోటు వర్షపాతం నేపథ్యంలో సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటి అవసరమున్న ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం భీమారం మండలంలోని గొల్లవాగు మధ్యతరహా ప్రాజెక్టును సందర్శించిన ఆయన ప్రాజెక్టులో నీటి నిల్వ స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి సాగుకు అధికంగా నీరు అవసరమవుతున్నందున, అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని తెలిపారు. ప్రాజెక్టులోని నీటి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాలు, పంటల సాగుకు సంబంధించిన సమాచారాన్ని వ్యవసాయ అధికారులు అందుబాటులోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం భీమారం మండల తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని, మండలంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న వీఓ భవనం పనులను కూడా పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు .భీమారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధుల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విద్యార్థుల ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ చ్వాలన్నారు .కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థుల చదువు, పరీక్షల సన్నద్ధతపై సమీక్షించిన ఆయన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను కూడా కలెక్టర్ సందర్శించారు. వంటశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సదానందం, ఆర్ఐ రజిత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదిగల భూమిని కబ్జా చేస్తే ఊరుకోం

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనం స్థలంలో అక్రమ నిర్మాణాలపై ఎమ్మార్పీఎస్ ఫైర్



**జైపూర్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి** మాదిగల అభ్యున్నతి కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు.జైపూర్ మండలం పెగడపల్లి శివారులోని సర్వే నంబర్ 152లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనం కోసం కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ తహసీల్దార్‌కు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుందిల్ల మల్లేష్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జి జలంపల్లి శ్రీనివాస్ మాదిగ,మండల ఇన్‌చార్జి ఇరిగిరాల మల్లేష్ మాదిగ మాట్లాడుతూ 20 ఏళ్లుగా కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మాదిగల భూమిపై కన్నేస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మించి ఇంతకాలం భూమిని పరిరక్షిస్తున్నామని తెలిపారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనం నిర్మాణం కోసం ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పూర్తికాకపోవడం బాధాకరమన్నారు.రాజకీయ అండతో మాదిగల భూమిని కబ్జా చేయాలని చూస్తే అది పగటి కలగానే మిగిలిపోతుంది అని హెచ్చరించారు. దళితులపై ప్రేమ ఉందని చెప్పుకునే నాయకులు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తమ సొంత భూములు ఇచ్చి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని సవాల్ విసిరారు.మాదిగల హక్కులపై దాడి చేస్తే రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తామని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు తేల్చిచెప్పారు. ప్రభుత్వ స్థలాన్ని రక్షించి, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెగడపల్లి సర్పంచ్ రామగిరి రాము, మండల ఉపసర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్,బోద్దుల శంకర్,వేల్పుల సతీష్,గాలిపెల్లి సత్యనారాయణ, నిట్టూరి జనార్ధన్,తోకల మహేష్, చిప్పకుర్తి శంకర్, మంతెన గణేష్,నక్క సాగర్,మంతెన దుర్గయ్య, మంతెన జక్కయ్య,తోకల గణేష్, నక్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మిని రద్దు చేస్తే ఊరుకోం

పేద ఆడబిడ్డల భరోసాను కాపాడాలి: కోవ లక్ష్మి

కల్యాణలక్ష్మి--షాదీముబారక్ కొనసాగించాలి..

పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 18 ప్రజా జ్యోతి** పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కల్యాణలక్ష్మి--షాదీముబారక్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి నిరసనలో పాల్గొని ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి--షాదీముబారక్ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపి పేదింటి ఆడబిడ్డలకు అందుతున్న ఆర్థిక భరోసాను దూరం చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. పేదల సంక్షేమ పథకాలను కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో 'తులం బంగారం' ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు అమల్లో ఉన్న కల్యాణలక్ష్మి పథకాన్నే రద్దు చేసే ప్రయత్నం చేస్తోందని కోవ లక్ష్మి ఆరోపించారు. తెలంగాణ ఆడబిడ్డల తరఫున బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని నిలదీస్తుందని స్పష్టం చేశారు. కల్యాణలక్ష్మి--షాదీముబారక్ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాతనపల్లి సీఐటీయూ నూతన కమిటీ ఎన్నిక




**రామకృష్ణాపూర్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి కాసర్ల రాజలింగు ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీని ప్రకటించారు.గౌరవాధ్యక్షులుగా ఎస్. వెంకటస్వామి, అధ్యక్షులుగా మారపల్లి మహేందర్, కార్యదర్శిగా గడ్డం రమేష్, ట్రెజరర్‌గా కాసర్ల కుమార్ ఎన్నికయ్యారు. సహాయ ఉపాధ్యక్షులుగా వి. కుమార్, మెరుగు శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా చిప్పకుర్తి రవి, సుధాకర్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కాసర్ల తిరుపతి, బచ్చలి రవి, ఆయిళ్ల రమేష్, ఆఇళ్ల రాజం, చిప్పకుర్తి రాజు, మారపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి మల్లేష్, ఇప్ప వెంకటి, మెరుగు విష్ణు, మద్దెల లక్ష్మి, వేముల లక్ష్మి ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయిలో సీఐటీయూ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కాసర్ల రాజలింగు తెలిపారు.

# భరోసా కేంద్రాన్ని సందర్శించిన మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్



**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ లోని భరోసా కేంద్రాన్ని మంచిర్యాల జోన్ డీసీపీ ఎ. భాస్కర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో బాధితులకు అందుతున్న సేవలను పరిశీలించి, సిబ్బందితో సమీక్షను మంగళవారం నిర్వహించారు. భరోసా కేంద్రం పరిసరాలను పరిశీలించిన డీసీపీ కేంద్రాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, మానసిక పరామర్శ, పునరావాసం తదితర సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడిని సానుభూతితో, గౌరవంగా స్వాగతించి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకోవాలని డీసీపీ సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, ఇతర బాధితులకు అవసరమైన సేవలను సకాలంలో అందించాలని, ప్రతి కేసును వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాధితుల గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని డీసీపీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, షీ టీమ్ ఎస్ఐ హైమా, సిబ్బంది పాల్గొన్నారు.

# పాపన్నగౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**జన్నారం,ఆగస్ట18(ప్రజాజ్యోతి)**బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జన్నారం మండల గౌడ సంఘం ప్రెసిడెంట్ మూల భాస్కర్ గౌడ్ కోరారు. మంగళవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై పాపన్నగౌడ్ విగ్రహాన్ని జయంతి సందర్భంగా ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం పొనకల్ టౌన్ ప్రెసిడెంట్ పొడేటి సతీష్ గౌడ్,బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ గుర్రం రాజారాంరెడ్డి, బీజేపీ మండల ప్రెసిడెంట్ మధుసుధన్ రావు,కాంగ్రెస్ పార్టీ జిలా కార్యదర్శి ముజాఫర్ ఆలీఖాన్,పొనకల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి, అంబేద్కర్ సంఘం మండల ప్రెసిడెంట్ సిటిమల భరత్ కుమార్,బీసీ కులాల పోరాట సమితి ఉమ్మడి జిల్లా నాయకులు కొదూరి చంద్రయ్య,గౌడ సంఘం జిల్లా నాయకులు కాసారపు పోచాగౌడ్, పరకాల తిరుపతి గౌడ్, ఎరుకల రమేశ్ గౌడ్.బీఆర్ఎస్ నాయకులు జనర్దన్, ఫజాల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే తదితరులు హాజర య్యారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా కష్టపడి పనిచేస్తూ చిన్న చిన్న లక్ష్యాలను సాధించడం ద్వారా పెద్ద లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. సమష్టి కృషి, ఐక్యతతోనే సమాజం అభివృద్ధి వైపు ముందుకు సాగుతుందని తెలిపారు. పాపన్న గౌడ్ జీవితం ద్వారా ఆత్మవిశ్వాసం, సమష్టి కృషి ఉంటే మంచి ఫలితాలను సాధించవచ్చనే సందేశం లభిస్తుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలు, ఆచరణాత్మక విధానాలు భావితరాల కు తెలియజేసేలా ప్రభుత్వం జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతులు, గౌడ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు దర్శన కేంద్రాలు కాదు.. ఆధ్యాత్మిక చైతన్య కేంద్రాలు కావాలి

మంచిర్యాలలో అర్చకులు, పురోహితుల సమ్మేళనం

**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):**దేవాలయాలు కేవలం దర్శనం చేసుకుని వెళ్లే ప్రదేశాలు కాకుండా సనాతన ధర్మం, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే కేంద్రాలుగా మారాలని మంచిర్యాలలో మంగళవారం నిర్వహించిన అర్చకులు, పురోహితుల సమ్మేళనంలో తీర్మానించారు. గోమాతను జాతీయమాతగా ప్రకటించాలని, గోవధ నిర్మూలనకు కఠినమైన చట్టాలను అమలు చేయాలని సమ్మేళనం డిమాండ్ చేశారు. ఈ అంశంపై డిసెంబర్ 17వ తేదీ వరకు 40 కోట్ల సంతకాలు సేకరించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని సరస్వతి శిశు మందిర్‌లో మంగళవారం 'అర్చకో దేవో భవః--ఆధ్యాత్మిక భారతి' పేరుతో గో సంరక్షణ ఆహ్వాన్ అభియాన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో అర్చకులు, పురోహితుల సమ్మేళనం నిర్వహించారు. దేశ భవిష్యత్తుకు ఆలయాలు మార్గదర్శక కేంద్రాలుగా నిలవాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రతి ఆలయానికి వచ్చే భక్తుడిలో ఆధ్యాత్మిక స్పృహను పెంపొందించి సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాల్సిన బాధ్యత అర్చకుల పై ఉందన్నారు. భక్తులకు మంత్రాల అర్థం, పూజా విధానం, ధర్మ సూత్రాలు, సనాతన విలువలపై అవగాహన కల్పించాలని సూచించారు. "ధర్మ రక్షణతో పాటు దేశ భవిష్యత్తుకు మార్గం చూపే బాధ్యత దీక్షతో పనిచేసే అర్చక స్వాములపై ఉందని అన్నారు. ప్రతి వారం ఆలయంలో 15 నిమిషాల పాటు భగవద్గీత, పురాణాల ఆధారంగా ధర్మ ప్రబోధం నిర్వహించాలని, భక్తులను పూజా కార్యక్రమాలు, దీపారాధన, నైవేద్యం, ఆలయ పరిశుభ్రతలో భాగస్వాములను చేయాలని నిర్ణయించారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు సనాతన ధర్మం, గో సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై నెలకు ఒకసారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. అలాగే ఇంట్లో ఆచరించాల్సిన నిత్య కర్మలు, పూజా విధానాలపై అర్చకులు ప్రజలకు ఆచరణాత్మక మార్గదర్శనం చేయాలని నిర్ణయించారు. గోసంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గోవధ నిర్మూలనకు కఠిన చట్టాల అమలుకు ప్రజా మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 17 వరకు నిర్వహించే 40 కోట్ల సంతకాల సేకరణ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రేమికులు, అర్చకులు, పురోహితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గో అభియాన్ ప్రతినిధులు జిల్లా ప్రభారీ వేముల హరిప్రసాద్, కర్ణకంటి రవీందర్, గోనె శ్యామ్‌సుందర్‌రావు, విశ్వనాథ ఆలయ చైర్మన్ దొంతుల ముఖేష్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి వేముల రమేష్, కామాఖ్య పీఠాధిపతి సతీష్ భవాని, విశ్వనాథ ఆలయ ప్రధాన అర్చకులు నరహరి శర్మ, వెంకటరమణ గురుస్వామి, బూరుగుపల్లి రామకృష్ణ, కొక్కొండ వేణుగోపాలచారి, శ్రీనివాస్, ముస్త్యాల ప్రవీణ్ శర్మ, దత్తాత్రేయ శర్మ, వేణు శర్మ, రమేష్ శర్మ, ప్రశాంత్ ఆచార్య, ప్రమోద్ ఆచార్య, వాసుదేవరావుతో పాటు సుమారు 30 మంది అర్చకులు, పురోహితులు పాల్గొన్నారు.



## ప్రమాద బీమా కోసం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆందోళన






రామకృష్ణాపూర్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి): రామకృష్ణాపూర్ యూనియన్ బ్యాంక్ ఎదుట సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. 70 ఏళ్లలోపు రిటైర్డ్ ఉద్యోగులకు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టి, అనంతరం బ్యాంక్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. 2024లో సింగరేణి యాజమాన్యం, యూనియన్ బ్యాంక్ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం బీమా సౌకర్యాన్ని అమలు చేయాలని నాయకులు కోరారు. సమస్య పరిష్కరించకపోతే అన్ని యూనియన్ బ్యాంక్ శాఖల ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎం అంజయ్య,ఆర్ రమేష్, పోతురాజుల చంద్రయ్య, కాల్వల నర్సయ్య జి రామయ్య,పి రాజలింగు, ఎ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ఉద్యోగ హక్కుల కోసం ఏజెన్సీ బంద్

**వాంకిడి మండల తుడుందెబ్బ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్**



కొమరం భీమ్ జిల్లా బ్యూరో ప్రతినిధి (వాంకిడి) ఆగస్టు 18 ప్రజా జ్యోతి పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసి యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న ఏజెన్సీ బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వాంకిడి మండల తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో నాయకులు మాట్లాడుతూ గతంలో ఏజెన్సీ ప్రాంత యువతకు పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్ అమలులో ఉండేదని ప్రస్తుతం ఆ అవకాశం లేకపోవడంతో ఆదివాసి యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ నియామకాల్లో గతంలో అమలులో ఉన్న 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత యువత భవిష్యత్తు ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఏజెన్సీ బంద్‌కు ఆదివాసి యువత విద్యార్థులు వ్యాపారులు ప్రజలు వివిధ సంఘాల ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు ఆదివాసి యువత ఉద్యోగ హక్కుల కోసం ఐక్యంగా నిలిచి ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయాలని తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు

# సీఎంపీఎఫ్ఓ కమిషనర్‌గా గోపాల్ సింగ్‌కు అదనపు బాధ్యతలు




మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి): కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ), రాంచీ కమిషనర్ పదవికి గోపాల్ సింగ్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ జారీ చేసిన అధికారిక కార్యాలయ మెమోరాండంలో పేర్కొంది. ప్రస్తుతం బొగ్గు మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న గోపాల్ సింగ్, 2026 ఆగస్టు 17 నుంచి సీఎంపీఎఫ్ఓ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. సీఎంపీఎఫ్ఓ కమిషనర్ పదవికి నియమిత నియామకం జరిగే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ రెండింటిలో ఏది ముందైతే అప్పటివరకు గోపాల్ సింగ్ అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ సంజీవ్ రంజన్ సంతకంతో కార్యాలయ మెమోరాండం జారీ అయింది. ఈ ఉత్తర్వుల ప్రతులను బొగ్గు శాఖ మంత్రి, సహాయ మంత్రి, సంబంధిత ఉన్నతాధికారులతో పాటు కోల్ ఇండియా లిమిటెడ్, ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కోల్ ఇండియాకు చెందిన వివిధ అనుబంధ సంస్థల సీఎండీలకు పంపించారు. దేశంలోని బొగ్గు గనుల కార్మికుల ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ తదితర సామాజిక భద్రతా అంశాలతో సీఎంపీఎఫ్ఓ కీలకంగా సంబంధం కలిగి ఉన్న నేపథ్యంలో, కమిషనర్‌గా గోపాల్ సింగ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# దండేపల్లిలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



దండేపల్లి, ఆగస్టు 18(ప్రజాజ్యోతి):దండేపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దండేపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు బండి రవి గౌడ్ మాట్లాడుతూ... సర్వాయి పాపన్న గౌడ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు, సామాజిక సమరసత నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని, సమాజ ప్రగతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రవి గౌడ్, గౌరవ అధ్యక్షుడు పుల్ల లక్ష్మీనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మగోని రమేష్ గౌడ్, దండేపల్లి పట్టణ అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు. అలాగే సంఘ నాయకులు బుర్ర తిరుపతి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పొన్నం చిన్నయ్య, రంగు సుధాకర్, గాజుల సత్తయ్య, పోడేటి శంకర్, మూల కమలాకర్ గౌడ్, తిరుపతి గౌడ్, చంటి, రామస్వామి, నారాయణ, బుర్ర చంద్ర గౌడ్ మరియు పలువురు గౌడ సంఘ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## తాండూర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



తాండూర్ ఆగస్టు 18 ప్రజాజ్యోతి తాండూర్ మండలం గౌడ సంఘం ఆధ్వర్యంలో వీర యోధుడు, బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఐబీ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం, ఆయన ధైర్యసాహసాలు, ప్రజల కోసం చేసిన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందిస్తూ గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం గౌడ్, శంకర్ గౌడ్, ప్రసాద్ గౌడ్, మనోహర్ గౌడ్, రవి గౌడ్, మండే గౌడ్, కిష్ట గౌడ్, సుధీర్ గౌడ్, భాస్కర్ గౌడ్, మహీధర్ గౌడ్, పున్నం గౌడ్ తదితరులతో పాటు గౌడ యువ నాయకులు ప్రసాద్ గౌడ్, సాయివర్ధన్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి సృజన్ గౌడ్, రుత్విక్ గౌడ్, అభిజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గౌడ సంఘం నాయకులు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## చెన్నూరు మినీ ట్యాంక్ బండ్ వద్ద గుడిసెల వెంకటస్వామి విగ్రహం ఏర్పాటు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చెన్నూరు పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ**



**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** పేదల పెన్నిధిగా, కార్మిక పక్షపాతిగా పేరుగాంచిన మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం (గుడిసెల) వెంకటస్వామి విగ్రహాన్ని చెన్నూరు పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ చెన్నూరు పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గుడిసెల వెంకట స్వామిగా పేదలు, కార్మికుల కోసం చేసిన సేవలు, పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు. గడ్డం (గుడిసెల) వెంకటస్వామి పేదల కోసం నిరంతరం పోరాడారని, కార్మికుల హక్కుల సాధనతో పాటు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, గుడిసెలు, వసతి కల్పించేందుకు విశేషంగా కృషి చేశారని చెన్న సూర్యనారాయణ తెలిపారు. ఆయనను అందరూ ఆప్యాయంగా 'కాకా' అని పిలిచేవారని పేర్కొన్నారు. 1929 అక్టోబర్ 5న జన్మించిన వెంకటస్వామి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడిగా, కార్మిక నేతగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి సేవలందించారని గుర్తుచేశారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ పథకాల సాధనకు కృషి చేయడంతో పాటు వేలాది మంది నిరుపేదలకు శాశ్వత వసతి కల్పించేందుకు ఆయన పోరాటాలు నిర్వహించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించి పేద విద్యార్థులకు విద్య అందించేందుకు కృషి చేశారని అన్నారు. కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై కేంద్ర మంత్రివర్గంలో కార్మిక, పునరావాస, జౌళి శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని చెన్న సూర్యనారాయణ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా, ఏపీసీసీ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారని గుర్తుచేశారు. చెన్నూరు పట్టణానికి వచ్చే ప్రధాన మార్గంలో మినీ ట్యాంక్ బండ్ ఉండటం వల్ల అక్కడ గుడిసెల వెంకటస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఆయన సేవలు, పోరాటాల గురించి ప్రజలకు, యువతకు తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యంగా పేదలు, కార్మికుల కోసం ఆయన చేసిన కృషికి గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సముచితమని వివరించారు. గుడిసెల వెంకట స్వామి విగ్రహం ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని, ప్రజల మనోభావాలను గౌరవించి మినీ ట్యాంక్ బండ్ వద్ద విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెన్న సూర్యనారాయణ కోరారు. గుడిసెల వెంకటస్వామి విగ్రహం చెన్నూరు ప్రజల గర్వకారణంగా, పేదలు, కార్మికుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు.

# ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా అప్రెంటిస్‌షిప్ లేదా జాబ్ మేళాల్లో చేరాలి

**ప్రారంభంలోనే పెద్ద మొత్తంలో వేతనాలను ఆశించకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి**

**మంచిర్యాల ఐటీఐ/ఏటిసి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు అధిక సంఖ్యలో పాల్గొన్న యువత**

**మంచిర్యాల ఐటీఐ కళాశాలలో మెగా జాబ్ మేళాకు భారీ స్పందన..**







**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా అప్రెంటిస్‌షిప్ లేదా జాబ్ మేళాల్లో చేరాలని మంచిర్యాల ఐటీఐ/ఏటిసి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు సూచించారు. ప్రారంభంలోనే పెద్ద మొత్తంలో వేతనాలను ఆశించకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు యువత నుంచి భారీ స్పందన లభించింది. ఐటీఐ, ఏటీసీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ఉద్యోగ, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళాను నిర్వహించారు. వివిధ ట్రేడ్స్ పూర్తి చేసిన 650 మందికి పైగా అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరై వివిధ కంపెనీల ప్రతినిధుల ఎదుట తమ అర్హతలను ప్రదర్శించారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన రేన్ మద్రాస్ ప్రైవేట్ లిమిటెడ్, మేధా సర్వో డ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రీమియర్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్, డైనమిక్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, శక్తి హార్మాన్ ప్రైవేట్ లిమిటెడ్, జెన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్అండ్‌టీ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ష్నైడర్ ఎలక్ట్రికల్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, ఐటీసీ ప్రైవేట్ లిమిటెడ్, ఎంటీఏఆర్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థలతో పాటు మంచిర్యాల ప్రాంతానికి చెందిన ఓరియంట్ సిమెంట్ (అదానీ), ఆదర్శ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ బాలాజీ సర్వీసెస్ (వి-గార్డ్), సహస్ర ఎంటర్‌ప్రైజెస్ (క్రాంప్టన్), రాజూరా మహారాష్ట్రకు చెందిన హర్ష కన్స్ట్రక్షన్స్, హైదరాబాద్‌కు చెందిన హెచ్ఆర్‌హెచ్--టీహెచ్‌డీ, యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్--టీహెచ్‌డీ సంస్థలు పాల్గొన్నాయి. జాబ్ మేళాలో ఎంపిక ప్రక్రియ ద్వారా ఎల్అండ్‌టీ--అమరావతి సంస్థకు 50 మంది, మేధా సర్వో డ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 29 మంది, రేన్ మద్రాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 107 మంది, ఓరియంట్ సిమెంట్--దేవాపూర్‌కు 52 మంది, బాలాజీ సర్వీసెస్‌కు 6 మంది, సహస్ర ఎంటర్‌ప్రైజెస్‌కు 6 మంది, ష్నైడర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 37 మంది, ఆదర్శ మోటార్స్‌కు 22 మంది, ఐటీసీ ప్రైవేట్ లిమిటెడ్‌కు 24 మంది, డైనమిక్ టూల్స్‌కు 18 మంది, హర్ష కన్స్ట్రక్షన్స్‌కు 10 మంది, జెన్ టెక్నాలజీస్‌కు 35 మంది చొప్పున మొత్తం 396 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు ఆయా సంస్థల ద్వారా తదుపరి ప్రక్రియ చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇదిలా ఉండగా, జూలై--2026లో నిర్వహించిన పరీక్షల్లో వివిధ ట్రేడ్స్‌లో అత్యధిక మార్కులు సాధించిన అభ్యర్థులను కూడా ఈ సందర్భంగా గుర్తించారు. ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో ఎ. సౌజన్య 592/600 మార్కులతో, ఫిట్టర్‌లో సలీల్ బైగ్ 576/600 మార్కులతో, ఎలక్ట్రానిక్ మెకానిక్‌లో ఎ. వినయ్ 561/600 మార్కులతో, టర్నర్‌లో స్టీవెన్సన్ 559/600 మార్కులతో, ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీలో ఎల్. శ్వేత 531/600 మార్కులతో ప్రతిభ కనబరిచారు. అలాగే కోపాలో సీహెచ్ పద్మ 591/600, సోలార్ టెక్నీషియన్‌లో బి. ప్రమోద్ 549/600, ఈడీటీ ట్రేడ్‌లో ఇల్ల భరద్వాజ్ 555/600, ఐఆర్‌డీఎం ట్రేడ్‌లో ఆర్‌వీఎస్ సుబ్రహ్మణ్యం 582/600, ఎంవీసీవీలో ఎల్లాల వివేక్ 542/600 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సుమారు 15 మంది అర్హత సాధించిన యువతను ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు, మరికొందరికి అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు అభ్యర్థుల అర్హతలు, సాంకేతిక నైపుణ్యాలను పరిశీలించి ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఐటీఐ శిక్షణతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమానికి వివిధ కంపెనీల ప్రతినిధులతో పాటు జన్నారం ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్, శ్రీరాంపూర్ ఐటీఐ ప్రిన్సిపాల్ సుజాత, మందమర్రి ఐటీఐ ప్రిన్సిపాల్ దేవానంద్, రామగుండం ఐటీఐ ప్రిన్సిపాల్ శేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా అప్రెంటిస్‌షిప్ లేదా జాబ్ మేళాల్లో చేరాలని సూచించారు. ప్రారంభంలోనే పెద్ద మొత్తంలో వేతనాలను ఆశించకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. నైపుణ్యాలను బాగా నేర్చుకుని అనుభవం సంపాదించుకుంటే భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. స్థానిక కార్పొరేటర్ సోము మాట్లాడుతూ, ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కాళ్లపై తాము నిలబడాలని, ఉద్యోగాల్లో స్థిరపడి తమ తల్లిదండ్రులకు అండగా నిలవాలని కోరారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఇటువంటి జాబ్ మేళాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కంపెనీల ప్రతినిధులు అభ్యర్థుల విద్యార్హతలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పరిశీలించి ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఐటీఐ శిక్షణతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా యువత మంచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను 100 శాతం రక్షణతో సాధించాలి

## శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):**సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆదేశించారు. ఏరియా అధికారులతో ఉత్పత్తి, ఉత్పాదకతపై ఆయన సమీక్షను మంగళ వారం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంస్థ శ్రీరాంపూర్ ఏరియాకు, వివిధ గనులకు నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, పనితీరుపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. డీజీఎం (ఐఈడీ) రాజన్న గనుల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, పనితీరు వివరాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జీఎంకు వివరించారు. ఈ వివరాల ఆధారంగా గనుల వారీగా ఉత్పత్తి లక్ష్యాల సాధనపై ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు, మేనేజర్లు, ఇతర అధికారులకు జీఎం దిశానిర్దేశం చేశారు. ఈసారి 100 శాతం రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. ఓపెన్‌కాస్ట్ గనుల్లో ప్రైవేటు కాంట్రాక్టు పనులు సైతం కొలిక్కి వచ్చినందున బొగ్గు ఉత్పత్తి శాతాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. భూగర్భ గనుల్లోనూ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ అని,



నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించినప్పుడే సంస్థ మనుగడ, అభివృద్ధి సాధ్యమవుతుందని జీఎం మునిగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉత్పత్తి పెంపుతో పాటు రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారుల కు సూచించారు. ఈ సమీక్షలో ఎస్ఓటు జీఎం కృష్ణ ప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, ఏరియా ఇంజనీర్ సురేష్, ఎస్ఆర్‌పీ ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, ఐకే ఓసీ, ఐకే-1(ఏ) ప్రాజెక్టు ఆఫీసర్ ఏ.వి.రెడ్డి, ఆర్కే గ్రూప్ ఏజెంట్ ఎన్.శ్రీధర్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (వర్క్‌షాప్) కృష్ణారెడ్డి, డీజీఎం (స్టోర్స్) మల్లయ్య, ఏరియా పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, క్వాలిటీ ఇన్‌చార్జి మురళి, అన్ని గనుల మేనేజర్లు, ప్రాజెక్టు ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**విద్య, ఉద్యోగం, ఉపాధి కోసం పోరాటం**

**22, 23 తేదీల్లో జిల్లా మహాసభలు**

**వార్త రూపంలో**

**ఆసిఫాబాద్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా మహాసభలను ఈ నెల 22, 23 తేదీల్లో జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. 1980 నవంబర్‌లో ఏర్పడిన డీవైఎఫ్ఐ విద్య, ఉద్యోగం, ఉపాధి కోసం దేశవ్యాప్తంగా నిరంతర పోరాటాలు నిర్వహిస్తోందన్నారు.సంఘం నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడంతోపాటు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకునేందుకు జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు, నిరుద్యోగులు




మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, కార్యకర్తలు చక్రి, ఎం.జశ్వంత్, సాయికిరణ్, నూతన్‌కుమార్, ఎన్.జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ ‘ అనుముల సాయి’ జ్ఞాపకార్థం పులిహోర ప్యాకెట్ల పంపిణీ

**అదిలాబాద్ టౌన్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి )**అదిలాబాద్ మండలం యాపలగూడ గ్రామానికి చెందిన అనుముల ఊషన్న కుమారుడైన స్వర్గీయ అనుముల సాయి పదవ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మంగళవారం అదిలాబాద్ రిమ్స్ ఆవరణలో పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ చిన్న వయస్సులోనే ఈ లోకాన్ని వదిలి, మా నుండి దూరమై 10 సంవత్సరాలు అయినను ఇంకా నీ జ్ఞాపకాలు మరువలేక పోతున్నామని, దైవ సన్నిధికి చేరిన నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చి: సాయి ప్రీతి, సాయి స్నిగ్ధ, సాయి కార్తికేయ, హర్షవర్ధన్, పాల్గొన్నారు.



## విధుల్లో చేరిన సూపర్ వైజర్ పద్మ



**లక్షెట్టిపేట, ఆగస్టు 18(ప్రజాజ్యోతి):** పట్టణంలోని ఐసీడీఎస్ అంగన్వాడీ సెక్టార్ 1 కు ఇటీవల బదిలీపై వచ్చిన సూపర్ వైజర్ పద్మ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని నీరజ రాణి సెంటర్ లో సూపర్ వైజర్ పద్మకు అంగన్వాడీ టీచర్స్ ఘనంగా స్వాగతం పలికి, సన్మానం చేశారు. అనంతరం నూతన సూపర్ వైజర్ పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శ కాలకనుగుణంగా టీచర్స్, సిబ్బంది పరస్పర సహకారంతో అంగన్వాడీ సెంటర్ లలో మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించ రాదని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ జ్యోతి, శంకరమ్మ లక్ష్మీ, రాధిక, నీరజరాణి, దుర్గ, కృష్ణవేణి, శాంత, రాజమణి, లత, విజయలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన రంగంలో పక్షపాతంపై విచారణ జరపాలి

**డీఎస్ఓపై ఆరోపణలు.. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేయాలి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల నారాయణ**



**ఆసిఫాబాద్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి**విద్యార్థులు, ఉపాధ్యాయులకు సమాన అవకాశాలు కల్పించాల్సిన జిల్లా సైన్స్ అధికారి విధుల్లో పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారంటూ పలువురు ఉపాధ్యాయులు, దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. కుల, సంఘ, బంధు ప్రీతులకు అతీతంగా పనిచేయాల్సిన అధికారి కొందరికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారని వారు పేర్కొన్నారు.గుజరాత్ విద్యా పర్యటనకు సీనియర్ ఉపాధ్యాయులను పక్కనపెట్టి జూనియర్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించారని ఆరోపించారు. కాగజ్‌నగర్‌లో పనిచేస్తున్న తనకు సన్నిహితమైన ఉపాధ్యాయుడికి వరుసగా అకాడమీ సమన్వయకర్తగా అవకాశాలు కల్పిస్తున్నారని, దహేగాం మండలానికి చెందిన మరో ఉపాధ్యాయురాలికి కూడా పునరావృతంగా అవకాశాలు దక్కుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు--2026 విషయంలోనూ పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఒక ఉపాధ్యాయుడికి అవార్డు దక్కేలా ప్రయత్నిస్తూ, మరో ఉపాధ్యాయుడిపై గుర్తుతెలియని వ్యక్తుల పేర్లతో ఫిర్యాదులు పంపించారని అన్నారు ఇన్‌స్పైర్ మానక్‌లో జాతీయస్థాయికి ఎంపికై, పేటెంట్ హక్కులు సాధించిన విద్యార్థిని మమత, మార్గదర్శక ఉపాధ్యాయుడు కేశవ్ కృషికి తగిన గుర్తింపు ఇవ్వకుండా అధికారి తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేశారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. జిల్లా స్థాయి విద్యార్థుల సదస్సులో నిర్వాహకులు, న్యాయనిర్ణేతల ఎంపికలోనూ పక్షపాతం జరిగిందని ఆరోపించారు.విద్యారంగంలో అవకాశాలు పూర్తిగా ప్రతిభ, పారదర్శకత ఆధారంగా కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల నారాయణ, నాయకులు రొడ్డ శంకర్, నాగరాజు, ఇగూరపు రాజయ్య, బొమ్మెన్న వెంకటి డిమాండ్ చేశారు. ఆరోపణలపై ఉన్నతాధికారులు స్వతంత్రంగా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

# కృష్ణకాలనీ కేరళ మోడల్ హైస్కూల్‌లో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

## విద్యార్థుల భద్రతపై షీ టీమ్ అవగాహన

**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):**విద్యార్థుల భద్రత, రక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణకాలనీ కేరళ మోడల్ హైస్కూల్‌లో జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది విద్యార్థులకు షీ టీమ్‌ల విధులు, ప్రధాన ఉద్దేశాలు, మహిళలు, బాలికల భద్రత కోసం అందిస్తున్న సేవలను వివరించారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, రహదారి భద్రత ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత లింకులు, అనుమానాస్పద సందేశాలకు స్పందించవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ



ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఏదైనా ఆపద లేదా సమస్య ఎదురైనప్పుడు వెంటనే డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు. అలాగే రామ గుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712659385ను సంప్రదించాలని, ఈ నంబర్లను విద్యార్థులు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ కానిస్టేబుళ్లు వనిత, సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్‌పై బీఆర్ఎస్‌ది అసత్య ప్రచారం

## పథకాలను నిలిపివేసే ప్రసక్తే లేదు..

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం: గుర్నులే మెంగజీ

**ఆసిఫాబాద్, ఆగస్టు 18, ప్రజాజ్యోతి** కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేస్తుందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నులే మెంగజీ అన్నారు. మంగళవారం డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క పిలుపు మేరకు వాంకిడి మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలు, రైతులు, మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పథకాలపై ప్రజల్లో అపోహలు సృష్టించేలా బీఆర్ఎస్ నాయకులు అసత్య



ప్రచారం చేయడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వాస్తవాలను వివరించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కొబ్రాగడే విలాస్, మారుతీ, గణేష్, ఉపాధ్యక్షుడు సెల్వట్‌కార్ పేంటు, వర్కింగ్ ప్రెసిడెంట్ డికొండ మహేష్, టౌన్ అధ్యక్షుడు కాంలేష్ (బంటి), కొడప్ప మారుతీ, ఉపాధ్యక్షుడు సమేల రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శివాజీ, సీనియర్ నాయకుడు అనిల్ గుండయ్యతో పాటు మండల, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి కలెక్టర్ హరిత శంకుస్థాపన

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

**ఆసిఫాబాద్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం వాంకిడి మండలం ఇందాని గ్రామంలో గ్రాన్యుల్స్ ఇండియా ఫార్మా కంపెనీ సీఎస్ఆర్ నిధులతో నిర్మించను న్న ఆరోగ్య ఉపకేంద్రానికి ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల, వెనుకబడిన ప్రాంతాల ప్రజ లకు వైద్య సౌకర్యాలను మరింత చేరువ చేసేందుకు జిల్లా యంత్రాం గం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రూ.25 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఆరోగ్య ఉపకేంద్ర



నిర్మాణం చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. ఉపకేంద్రం పూర్తయితే ఇందాని గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. ప్రజారోగ్య అభివృద్ధిలో ప్రైవేటు సంస్థలు సామాజిక బాధ్యతతో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.నాగేంద్ర, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గురువయ్య, తహసీల్దార్, ఎంపీడీవో, గ్రాన్యుల్స్ ఇండియా ప్రతినిధి లోకేష్, సర్పంచ్ నిర్మల, పంచాయతీ కార్యదర్శి, సంస్థ ఇంజనీరింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి

**ఆర్టీఐ నిర్మల్ డివిజన్ అధ్యక్షుడు రంజిత్**



**లక్ష్మణ చాంద, ఆగస్టు18 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను వేరు చేసి శక్తి శాఖ కింద స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని చూస్తున్న విధానం పేద మధ్యతరగతి విద్యార్థుల విద్యా హక్కులను కాలరాయడమేనని ఆర్టీఐ న్యాయసేవ ప్రజా చైతన్య సమితి నిర్మల్ డివిజన్ అధ్యక్షుడు గుడ్ల రంజిత్ స్పష్టం చేశారు. మంగళవారం రోజున ఆయన మాట్లాడుతూ ప్రజాధనం, హక్కుల పరిరక్షణ, రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కును పరి రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పేరుతో ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెడితే భవిష్యత్తులో ఫీజులు పెరిగి, పేద విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్యకు దూర మయ్యే ప్రమాదం ఉందని అన్నారు. డిప్లొమా విద్యా ప్రమాణాల రక్షణ దశాబ్దాలుగా మరియు వాదీజు నిబంధనల ప్రకారం నడుస్తున్న సాంకేతిక ఇంజనీరింగ్ కోర్సులను వొకేషనల్ శిక్షణతో కలపడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారన్నారు.

# కుంటాల జలపాతాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**--ఐటీడీఏ పీఓ మంద మకరందు**



**నేరడిగొండ ఆగస్టు 18( ప్రజా జ్యోతి):**ఆదిలాబాద్ జిల్లా నేరడి గొండ మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కుంటాల జలపాతాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు మంగళవారం సందర్శించారు జలపాతం పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, అక్కడి ప్రకృతి సోయగాలను తిలకించారు.ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. కుంటాల జలపాతం ప్రకృతి సౌందర్యానికి నిలయమని, దీనిని ప్రపంచ పర్యాటక పటంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రకృతి పరిరక్షణకు ఎలాంటి విఘాతం కలగకుండా, ఎకో టూరిజం ద్వారా పర్యాటకులకు అవసరమైన మెరుగైన మౌలిక వసతులు, సురక్షితమైన సౌకర్యాలను దశలవారీగా కల్పిస్తామని తెలిపారు.ఈ పర్యాటక అభివృద్ధి ద్వారా స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయంగా ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు. కుంటాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు. ఈ పర్యటనలో అధికారులు జలపాతం పరిసరాల్లో పర్యాటక వసతులు, పర్యావరణ పరిరక్షణ చర్యలపై వివరాలు సేకరించారు.

# నేరడిగొండలో హోరెత్తిన పంచాయతీ వర్కర్ల నిరసన



ఎంపీడీవో ఆఫీస్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

**నేరడిగొండ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మల్టీపర్పస్ వర్కర్లు చేపట్టిన నిరసన దీక్షలు తీవ్ర రూపం దాల్చాయి. గ్రామ పంచాయతీల్లో రాత్రింబవళ్లు కష్టపడుతున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, తమ న్యాయమైన డిమాండ్లను దేగకళ్లతో పరిశీలించి నెరవేర్చాలని కోరుతూ కార్మికులు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ పరిసరాలను హోరెత్తించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ, మల్టీపర్పస్ విధానం పేరుతో కార్మికులపై మోపే అదనపు పనిభారం తట్టుకోలేకపోతున్నామని, పైగా నెలానెలా వేతనాలు సక్రమంగా చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, తక్షణమే తమను 2వ పీఆర్సీ పరిధిలోకి తీసుకువచ్చి వేతనాలు పెంచాలని, అదనపు భారాన్ని మోపుతున్న మల్టీపర్పస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న జీవో నెం. 51లో తగిన మార్పులు, సవరణలు చేయాలని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రతి నెలా నేరుగా బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని కోరారు. అలాగే అక్రమంగా ఉద్యోగాల నుండి తొలగించే చర్యలను నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పనిలో ఉంటూ ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబాలలోని వారసులకు పంచాయతీల్లో ఉపాధి కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు తీర్చకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు, మండల పంచాయతీ కార్మికులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి





జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 18 ,( ప్రజాజ్యోతి ).** విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకుంటూ, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బాసర ఐఐఐటీలోని సమావేశ మందిరంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటి) హైదరాబాద్ భాగస్వామ్యం తో నిర్వహించిన సెమికండక్టర్ డిజైన్ లపై ఐదు రోజుల ప్రత్యేక వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సెమికండక్టర్ తయారీ, డిజైనింగ్ లకు ఎంతో డిమాండ్ ఉందని, ఈ రంగాలు అత్యంత కీలకమైనవని అన్నారు. ఐఐఐటీ విద్యార్థులకు ఇటువంటి శిక్షణ లభించడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. విద్యార్థులు తమ కోర్ సబ్జెక్టులపై పట్టు సాధించాలని చెప్పారు. లభించిన ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని శాస్త్ర సాంకేతి క రంగాల్లో గొప్పగా ఎదగాలని కాంక్షించారు. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచేలా విద్యా బోధన సాగాలని సూచించారు. విద్యార్థులు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకునేందుకు అన్ని వనరులను సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. విద్య పూర్తికాక ముందే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందేలా తగిన అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు విద్యార్థులకు బయట సమాజంలో ఉన్న అవకాశాలను వివరించి, వారిలో స్ఫూర్తిని నింపారు. ఏ విషయమైనా కూడా అధ్యాపకులను అడిగి విషయావగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి విషయాన్ని లోతుగా విశ్లేషించుకొని, క్షుణ్ణంగా అర్థం చేసుకున్నప్పుడు అంశాలపై పట్టు సాధించవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వర్సిటీ ఉపకులపతి గోవర్ధన్, ఎన్ఐఈఎల్ఐటి హైదరాబాద్ ఇన్చార్జ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మణ్ కోర్ర, ఓఎస్డి మురళీ దర్శన్, ఐడెక్స్ మాజీ డైరెక్టర్ కల్నల్ (రిటైర్డ్) ఎ.కె. సింగ్, వీర టాక్టికల్ డైనమిక్స్ సీఈఓ సాయి తేజ, క్వాక్టెర్వాయన్స్ క్వాంటం ల్యాబ్స్ వి.పి. సేల్స్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సోనాల లో ఘనంగా డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ



**సోనాల, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** గ్రామంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలనే లక్ష్యంతో చేపట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నేడు సోనాలలో వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు హాజరై లబ్ధిదారులకు కొత్త డిజిటల్ రేషన్ కార్డులను స్వయంగా అందజేశారు. తహసిల్దార్ మల్లేష్ మాట్లాడుతూ, "రేషన్ పంపిణీ వ్యవస్థను ఆధునీకరించడంలో భాగంగానే డిజిటల్ కార్డులను అందిస్తున్నాం. సాంకేతికత ద్వారా ప్రతి పేద కుటుంబానికి రావలసిన కోటా పక్కదారి పట్టకుండా లభిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాల్ల బిందుజ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ తుల శ్రీకాంత్, వార్డ్ మెంబర్లు స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 18 ,( ప్రజాజ్యోతి )** ఇటీవలి భారీ వర్షాలు కురిసినందున దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం బాసర మండలం బిద్రెల్లి సమీపంలో ఇటీవలి భారీ వర్షాలకు దెబ్బతిన్న అంతర్రాష్ట్ర రహదారిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంతమేరకు రోడ్లు దెబ్బతిన్నాయో అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రహదారులు ఉండాలన్నారు. అవసరమైన సూచికల బోర్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, తహసిల్దార్ పవన చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ మండలంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ పర్యటన



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 28 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల, దిలావార్పూర్ మండలం గుండంపల్లి గ్రామాల్లో పంచాయతీ రాజ్ పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ సుధాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన ఫామ్ పాండ్ పనులను డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు. పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పలువురు గ్రామస్తులకు చెత్తబుట్టలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రజలెవరు చెత్తను బయట పారవేయకుండా, చెత్త బుట్టలో వేసి చెత్త వాహనాలకు అందించాలని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని తెలిపారు. స్టీల్ బ్యాంక్ ను పరిశీలించారు.అనంతరం గుండంపల్లి గ్రామంలో పర్యటించారు. అధికారులతో కలిసి గ్రామంలోని ఫామ్ పాండ్, ఫిష్ పాండ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడుతూ, పరిశుభ్రతను పాటించాలని చెప్పారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో చేపట్టిన పనులన్నీ సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేపట్టిన వివిధ పనుల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణాభివృద్ధి పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఈఈ ఆర్డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో యాదగిరి నర్సింగరావు కుటుంబాన్ని పరామర్శించిన కూచాడి శ్రీహరిరావు



**మామడ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన యాదగిరి నర్సింగరావు గారు మృతి చెందడం తో, విషయం తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు గారు ధర్మారం గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సింగరావు కుమారుడు అశ్విన్‌ను ఓదార్చి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని శ్రీహరి రావు గారు ఆకాంక్షించారు.పరామర్శ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీంరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ గాజుల రవికుమార్,నిర్మల్ గండి రామన్న చెర్మెన్ కొట్టే శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి



**మామడ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** తెలంగాణ పార్టీ కార్యాలయం లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరియు ఇతర పార్టీ నాయకులతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమం కోసం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గారు చేసిన పోరాటం చిరస్మరణీ యం అని పేర్కొన్నారు..

## యువకుడి రక్తదానం




**మామడ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** అతను ఆపదలో ఉన్నవారి కి ఆర్థికంగా, మానసికంగా సహాయం చేస్తూ సమాజంలో గొప్ప సామాజిక కార్యకర్తగా నిలుస్తున్నాడు. ఇబ్బందులు తీర్చిన ఆయనను నిజమైన ప్రాణదాతగా దేవ దూతగా అభివర్ణిస్తున్నారు. రక్తం అవసరమైతే ఎక్కడికైనా వెంటనే చేరుకొని సహాయం చేస్తున్నాడు. తన సేవలతో వందల మందికి ఆదర్శగా నిలుస్తున్నాడు.స్వార్థం లేకుండా పరులకోసం పనిచేసే నిస్వార్థ సేవకుడు.ఆపదలో ఉన్న వారికి కుల, మత, ప్రాంతీయ భేదాలు చూడకుండా ఆర్థికంగా ఆపన్న హస్తం అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నాడు నిర్మల్ జిల్లా కుబీర్ మండల వాసి ముత్యం శివాయి గారు... ఈ రోజు నిర్మల్ ఆదిత్య హాస్పిటల్ లో రుక్మవ్వ అనే పేషెంట్ కు రక్తం కావాలి అని అనగానే వెంటనే స్పందించి వెళ్ళి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు.

# గోదావరి తీరంలో పుష్కర ఘాట్ నిర్మించాలి

: కూచాడి శ్రీహరిరావు గారికి వినతి

**మామడ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** పొన్కల్ గోదావరి నది వద్ద పొన్కల్ గ్రామంలో నూతన పుష్కర ఘాట్ నిర్మించాలని కోరుతూ గ్రామ ప్రజలు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరిరావు గారికి వినతిపత్రం సమర్పించారు.పొన్కల్ గ్రామంలోని గోదావరి నది తీరంలో శ్రీ నాగదేవత, హనుమాన్ ఆలయాలు ఉన్నాయని, గతంలో ఈ ప్రాంతంలో పుష్కర ఘాట్ ఉండేదని గ్రామస్థులు తెలిపారు. అయితే బ్యారేజీ నిర్మాణం కారణంగా ఆలయాలు, పుష్కర ఘాట్ ముంపునకు గురయ్యాయని పేర్కొన్నారు.ప్రస్తుతం బ్యారేజీ దిగువ భాగంలో శ్రీ నాగదేవత, హనుమాన్ ఆలయాల నిర్మాణ పనులు కొనసాగుతున్నందున, అదే ప్రాంతంలో నూతనంగా పుష్కర ఘాట్ నిర్మించేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ నిర్మాణానికి సంబంధించి అధికారులతో చర్చించి చర్యలు చేపట్టాలని శ్రీహరిరావును కోరారు.ఈ కార్యక్రమంలో



మామడ మండల్ పార్టీ అధ్యక్షులు సంతోష్ నాయక్ కాలగిరి గంగారెడ్డి. మంగు లింగన్న.నల్ల లింగారెడ్డి. మైనార్టీ నాయకులు రఫీ వీడీసీ చేర్మెన్ కాలగిరి నరేష్ రెడ్డి. మరియు వీడీసీ సభ్యులు సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజిరెడ్డి ఉప సర్పంచ్ పారుపల్లి రాజారెడ్డి మరియు వార్డు సభ్యులు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా నివాళులర్పించిన బీజేపీ నాయకులు

**మామడ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాల వేసి బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ మాట్లాడుతూ బహుజన యోధుడు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, పేదల కోసం సొంత రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. మొఘల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి, గోల్కొండ కోటను సైతం జయించిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్ అని తెలిపారు. ఆయన చూపిన ధైర్య సాహసాలు, సమ సమాజ స్థాపన కోసం చేసిన కృషి నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి ముత్యం రెడ్డి, కౌన్సిలర్



కూన శశాంక్, మాజీ కౌన్సిలర్ నరేందర్, బీజేపీ నాయకులు కందుల హరీష్, పుదరి రంజిత్, సంతోష్, ఉదయ్ గౌడ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

**ఖానాపూర్ ఆగస్టు 18:( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు విద్యానగర్లోని పాపన్న గౌడ్ విగ్రహం ముందర గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం జరిగింది మొట్టమొదట గౌడ సంఘ పట్టణ అధ్యక్షులు ఓల్లల చిన్ననర్సా గౌడ్ తో పాటు పలువురు పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా చిన్నానర్సగౌడ్ మాట్లాడుతూ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర సమర యోధుడని అన్నారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం,సామాజిక సమానత్వం వంటి విలువలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆశయాలు నెరవేర్చాలని అన్నారు గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.పాపన్న గౌడ్ ఆశయాలను యువతకు తెలియజేస్తూ, ఆయన స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో



కాసారం మల్లేష్ గౌడ్, గుగ్గిళ్ళ శంకర్ గౌడ్, దుర్గం వెంకా గౌడ్,గుగ్గిళ్ళ సంతోష్ గౌడ్,జిల్లా యువజన అధ్యక్షుడు దొనికెని మహేశ్వర్ గౌడ్, కైరం సురేష్ గౌడ్, మర్రిపల్లి శేఖర్ గౌడ్ కోల బన్ను గౌడ్ అమరవేణి శంకర్ గౌడ్, బుర్ర రాజారాం గౌడ్,బండి పెళ్లి ప్రకాష్ గౌడ్, దాసు గౌడ్,సింగం నరేష్ గౌడ్,గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్ కత్తి మహేష్ గౌడ్,బొంగోని సురేష్ గౌడ్ గడ్డం సుధాకర్ గౌడ్ పట్టణ గౌడ సంఘం సభ్యుల తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఉట్నూర్‌లో కాంగ్రెస్ పార్టీ పి.ఏ.సి సమావేశం..

హాజరైన కూచాడి శ్రీహరిరావు



**మామడ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**ఉట్నూర్ పట్టణంలోని జి.ఎన్. ఆర్ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పి.ఏ.సి. (పొలిటికల్ అఫైర్స్ కమిటీ) సమావేశానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరిరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీని మరింత బలో పేతం చేయడం, ప్రజా సమస్యలపై సమన్వయంతో ముందుకు సాగడం, సంస్థాగతంగా పార్టీని పటిష్టం చేయడంపై నాయకులు చర్చించారు.

## చంద్రశేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు



**మామడ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి గారి తల్లి ఇటీవల మృతి చెందిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ గారు, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు నిర్మల్‌లోని ఏ ఎన్ రెడ్డి కాలనీ లో చంద్రశేఖర్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి, సూడా చైర్మన్‌తో పాటు పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మస్కాపూర్ హైస్కూల్ విద్యార్థులచే సోషల్ ప్రాజెక్ట్ మేళ



**ఖానాపూర్ ఆగస్టు 18( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో సామాజిక అంశాల పై అవగాహన పెంచే లక్ష్యంతో సోషల్ ప్రాజెక్టుల మేళాను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని వివిధ సామాజిక అంశాలపై సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులలో విక్రమ్ రాకెట్ మోడల్, భూమి అంతర్గత నిర్మాణం, అటవీ పరిరక్షణ, వాతావరణ విస్తరణ, అక్షాంశాలు-రేఖాంశాలు, సౌర కుటుంబం, మహా సముద్ర భూతల స్వరూపం, అగ్ని పర్వత అంతర్నిర్మాణం వంటి అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తాము తయారు చేసిన ప్రాజెక్టుల వివరాలను సందర్శకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్, గైడ్ ఉపాధ్యాయులు రాపర్తి కిషన్ ప్రసాద్ ఇతర ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి

**నేరడిగొండ, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక కొండంత అండగా నిలుస్తున్న 'కల్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలను యథావిధిగా కొనసాగించాల్సిందేనని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు మేరకు ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాలో పాల్గొనేందుకు నేరడిగొండ మండల పరిధిలోని కుప్టి, కుమారి గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలిచాయని, అలాంటి ప్రజాదరణ పొందిన పథకాలను నిలిపివేయకుండా వెంటనే అమలు చేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రెడ్ల కమలాకర్ రెడ్డి, బి.ఎన్. రాజేశ్వర్, సిహెచ్. నీలేష్, కొయ్యడి గంగయ్య, పి. శ్రీనివాస్, వి. సాయి, భూమేష్ గౌడ్, ఎట్టం గంగాధర్, పరమేశ్వర్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే

మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వినతి

బాసరలో సేవాలాల్ మహారాజ్, జగదాంబ ఆలయ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం ఇవ్వాలని విన్నపం



**బాసర ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మంగళవారం ఎమ్మెల్యే రామరావ్ పటేల్ కలిసి పలు సమస్యలను విన్నవించారు. హామ్ పథకంలో మంజూరైన రోడ్ల పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయని, గత ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఇకనైనా రోడ్ల నిర్మాణాలు చేపట్టి రవాణా మార్గాన్ని మెరుగుపరచాల్సిందిగా కోరారు. కొన్నిచోట్ల డబుల్ లైన్ రోడ్లు వేయాల్సిందిగా వినతి పత్రంలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిపై, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధిపై వారిద్దరి మధ్య చర్చ జరిగింది. అదేవిధంగా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో బంజారాల ఆరాధ్య దైవ మైన సేవాలాల్, జగదాంబ ఆలయ నిర్మాణానికి ఒక ఎకరం స్థలాన్ని ఇవ్వాలని కోరారు. దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరకు దేశ నలుమూలల నుండి గిరిజనులు వస్తారని, వారి సౌకర్యార్థం సేవాలాల్ మహారాజ్ సంఘ భవనం నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఆయన వెంట నాయకులు సాంప్లీ రమేష్ తో పాటు పలువురు ఉన్నారు.

# దహెగావ్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ భోక్రె శంకర్





**అదిలాబాద్ టౌన్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి )** బేల మండలం దహె గావ్ గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన 70 స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం గ్రామ సర్పంచ్ భోక్రె శంకర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో రాని రేషన్ కార్డులు, రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే పేదలకురావడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డు వస్తుందన్నారు. ఏదైనా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమ వుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాక్లే రాందాస్, మాజీ ఎంపీపీ హుల్కె బాపూరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వన్కడే వామన్, బేల మండల అధ్యక్షులు వన్కడే రూప్ రావ్, బోయర్ ప్రభాకర్, చంద్రకాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దారిలో ఐటీడీఏ పీవో విస్తృత పర్యటన

**నేరడిగొండ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు మంగళవారం వాగ్దారి గ్రామ పంచాయతీని సందర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధి, నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఫార్మ్ పాండ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి, ఫార్మ్ పాండ్‌ను మార్కౌట్ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి గ్రామంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి వ్యవసాయ పరిస్థితులు, నీటి వనరులు, సాగు అవసరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు, వ్యవసాయానికి అవసరమైన నీటి లభ్యతను మెరుగుపరచడంలో ఫార్మ్ పాండ్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం రైతులకు ఎల్‌నినో ప్రభావం మరియు దాని కారణంగా ఏర్పడే ప్రతికూల వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తీరులో మార్పులు, ఉష్ణోగ్రతల్లో పెరుగుదల, వర్షాలు ఆలస్యంగా లేదా అసమానంగా కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి సంరక్షణ చర్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ఫార్మ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌ల వంటి నీటి సంరక్షణ



నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు మార్గదర్శనం చేశారు. గ్రామస్థాయిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీవో అధికారులతో పాటు వాగ్దారి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇతర సంబంధిత సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ధ్యానమే పరమ సాధనం



**మామడ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** ఆగస్టు పర్వదినాన మామడ మండలంలోని పొన్కల్ గ్రామ ఉన్నత పాఠశాల మరియు ఎంపీపీ ఎస్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సామూహికంగా విద్యార్థులందరికీ ఒకే చోట ధ్యానం దాని విశిష్టతను గురించి పిరమిడ్ ట్రైనర్ లతా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ధ్యానం చేయడం ద్వారా ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, ప్రతినిత్యం మనిషికి ధ్యానం తప్పనిసరి అని తెలిపారు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, మెదడు పనితీరు మెరుగుపడుతుందని, నాడీ వ్యవస్థ ప్రశాంతతను పొందుతుందని తాజా ఆరోగ్య నివేదికలు తెలుపుతున్నాయి. ఉరుకులు పరుగుల ఆధునిక జీవితంలో ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని అలవాటు చేసుకోవాలని పిరమిడ్ ట్రైనర్ లతా అన్నారు. ధ్యానం వల్ల ఏకాగ్రత, ఒత్తిడి తగ్గింపు, గాఢ నిద్ర మొదలకు అనేక విషయాల గురించి పిరమిడ్ ట్రైనర్ విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

# నిర్మల్ లోభక్తి శ్రద్ధలతో మంగళగౌరీ వ్రతాలు

## సౌభాగ్యం, ఆయురారోగ్యం, కుటుంబ సుఖశాంతుల కోసం మహిళల ప్రత్యేక ఆరాధన

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 18 ,( ప్రజాజ్యోతి ).** శ్రావణ మాసం వచ్చిందంటే మహిళల ఇళ్లలో ఆధ్యాత్మిక సందడి నెలకొంటుంది. ముఖ్యంగా శ్రావణ మంగళవారాలు మంగళగౌరీ వ్రతాలకు ఎంతో విశిష్టమైనవిగా భావిస్తారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ గౌరీ దేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, తమ కుటుంబ సౌభాగ్యం, భర్తకు ఆయురారోగ్యాలు, కుటుంబంలో సుఖశాంతులు కలగాలని ప్రార్థిస్తారు. శ్రావణ మాసంలోని ప్రతి మంగళవారం మంగళగౌరీ వ్రతం లేదా మంగళగౌరీ నోము ఆచరించే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతోంది.





### పార్వతీదేవి స్వరూపమే మంగళగౌరీ

మంగళగౌరీ అమ్మవారు పార్వతీదేవి స్వరూపంగా భక్తులు ఆరాధిస్తారు. 'మంగళం' అంటే శుభం, 'గౌరీ' అంటే పార్వతీదేవి. అందుకే మంగళగౌరిని సర్వమంగళ స్వరూపిణిగా భావిస్తారు. శ్రావణ మంగళవారాల్లో అమ్మవారిని పసుపు, కుంకుమ, పుష్పాలు, దీపాలతో పూజించి మంగళకరమైన జీవితాన్ని ప్రసాదించాలని కోరుకుంటారు. వివాహిత మహిళలు తమ మాంగల్య సౌభాగ్యం కలకాలం నిలవాలని, భర్తకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఈ వ్రతాన్ని భక్తితో ఆచరిస్తారు. పెళ్లికాని యువతులు కూడా మంచి జీవిత భాగస్వామి, భవిష్యత్ దాంపత్య సౌఖ్యం కోసం మంగళగౌరీదేవిని ప్రార్థించే ఆచారం ఉంది.

### మంగళగౌరీ వ్రతానికి పురాణ ప్రాశస్త్యం

మంగళగౌరీ వ్రత మహత్యాన్ని శ్రీకృష్ణుడు ద్రౌపదికి వివరించినట్లు పురాణ సంప్రదాయంలో ప్రస్తావన ఉంది. సుశీల అనే మహిళ మంగళగౌరీదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించి తన భర్తకు ఏర్పడిన ఆపదను తొలగించుకున్న కథను వ్రతకథగా చెబుతారు. ఈ కథ ద్వారా భక్తి, విశ్వాసం, దైవారాధనకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తారు.

### వాయనం, ముత్తయిదువుల ఆతిథ్యానికి ప్రత్యేకత

మంగళగౌరీ వ్రతంలో ముత్తయిదువులను పిలిచి పసుపు, కుంకుమ, తాంబూలం తదితర మంగళకర వస్తువులతో గౌరవించడం, వాయనం ఇవ్వడం ప్రత్యేక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇది కేవలం ఆచారం మాత్రమే కాకుండా మహిళల మధ్య ఆత్మీయత, పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే సంప్రదాయంగా నిలుస్తోంది.

### భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా శ్రావణ మంగళవారాలు

మంగళగౌరీ వ్రతం ద్వారా మహిళలు తమ కుటుంబ క్షేమాన్ని కోరుకోవడంతో పాటు మన పూర్వీకులు అందించిన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కొనసాగిస్తున్నారు. ఇళ్లలో దీపాలు వెలిగించి, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను శ్రద్ధగా విని, మంగళహారతులు ఇస్తూ మంగళగౌరీదేవిని కొలుస్తారు. శ్రావణ మంగళవారాల్లో భక్తిశ్రద్ధలతో మంగళగౌరీదేవిని ఆరాధించడం ద్వారా ప్రతి ఇంటా మంగళం, సౌభాగ్యం, సుఖశాంతులు వెల్లివిరియాలని మహిళలు ఆకాంక్షిస్తున్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి. అదిత




**ఆగస్టు18, సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.అదిత అట్టి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు అదిత మాట్లాడుతూ....యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన మహనీయుడని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పోరాడిన వీరుడని అన్నారు. వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ వారిని ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం. అని అన్నారు. నిత్య స్ఫూర్తి ప్రదాత సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను హడల్ లెత్తించిన వీరుడని అన్నారు. వీరి స్ఫూర్తితో యువత ముందుకు వచ్చి ఆదర్శంగా ఉండాలని సూచించారు.

## హనుమాన్ మందిర్ గణేష్ పద్మావతి నగర్ గణేష్ మండలి నూతన కార్యవర్గం



ఖానాపూర్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)రానున్న గణేష్ జ్యోతి ఉత్స వాలను పురస్కరించుకొని ఖానాపూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంక టేశ్వర స్వామి దేవస్థానంలో నూతనంగా హనుమాన్ మందిర్ గణేష్ మండలి పద్మావతి నగర్ ఎన్నికల కమిటీ ఏకగ్రీవంగా మంగళవారం జరిగింది. అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ కార్యదర్శి నరేష్ కోశాధికారి అన్వేష్,సురేష్ ధనుష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నిమ్మల రమేష్ వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న,లింగాల రాములు రాం భీమన్న లక్ష్మణ్ అశోక్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. పూర్తి కార్యవర్గాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు

## ఏఆర్ఎస్ రైస్ మిల్లులో విజిలెన్స్ తనిఖీలు



ఖానాపూర్ ఆగస్టు 18( ప్రజా జ్యోతి )నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సతన్పెల్లి ఏఆర్ఎస్ అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో నూ మంగళవారం విజిలెన్స్ డీఎస్పీ సీతారెడ్డి నేతృత్వంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బియ్యం, ధాన్యం నిల్వలు, రికార్డులు, లావాదేవీలను క్షుణంగా పరిశీలించారు. పూర్తి వివరాలతో డీఎస్పీకి నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నగేష్ తో పాటు పలువురు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అత్తాపూర్ జాయ్ హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత

### వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి చెందిందని బంధువులఆందోళన

హైదరాబాద్ : అత్తాపూర్ పిస్ పరిధిలోని జాయ్ హాస్పిటల్ వద్ద మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జ్వరం అని హాస్పిటల్లో చేరిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందడంతో, వైద్యుల నిర్లక్ష్యమేకారణమంటూ మృతురాలి ధువులుఆసుపత్రి ముందు భారీగా చేరుకునిఆందోళనకు దిగారు. స్థానికంగా ఉండే శ్రీలత (28) అనే మహిళకు నిన్న జ్వరం రాగా కుటుంబ సభ్యులు ఆమెను అత్తాపూర్, సమీపంలో నిజాయ్, హాస్పిటల్లో చేర్పించారు. నిన్నటి నుంచిచికిత్స అందిస్తున్నామని చెప్పిన ఆసుపత్రి యాజమాన్యం, రాత్రి సమయానికి పరిస్థితి విషమంగా ఉందంటూ ఐసీయూ (ఎఐజ)కి తరలించారు. ఆ తర్వాత శ్రీలత మృతి చెందినట్లు ప్రకటించడంతో బంధువులు షాక్కు గురయ్యారు. వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.

## తిరుమలలో ఘనంగా గరుడ పంచమి

గరుడ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం తిరుమలలో శ్రీమలయప్పస్వామివారు గరుడ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ ప్రారంభమైంది.

# అసంపూర్తిగా ఉన్న బీసీ బాలికల వసతిగృహాన్ని పూర్తి చేయాలి

### భవనం పూర్తి చేయకపోతే ఆందోళనలు చేపడతాం

### పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి

ఆసిఫాబాద్, ఆగస్టు 18, ప్రజా జ్యోతి జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో అసంపూర్తిగా ఉన్న బీసీ బాలికల పోస్టుమెట్రిక్ వసతిగృహ భవనాన్ని వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం పీడీఎస్యూ ఆధ్వర్యంలో నాయకులు వసతిగృహ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సుమారు రూ. 3.50 కోట్లతో మూడు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన భవనం 70 శాతం పనులు పూర్తయినప్పటికీ మిగిలిన పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్లాస్టింగ్, కిటికీలు, తలుపులు, విద్యుత్ వైరింగ్, ఫ్లోరింగ్ తదితర పనులు పూర్తిచేయాల్సి ఉందన్నారు. నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. భవనం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి, లోపల పశువులు సంచరిస్తున్నాయని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, భవనం లోపల బీరు సీసాలు, సిగరెట్ ప్యాకెట్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం బాలికల వసతిగృహాలు అద్దె భవనాల్లో ఇరుకైన గదులతో కొనసాగుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని




అన్నారు. నూతన భవనం పూర్తయితే 200 మందికి పైగా విద్యార్థులకు వసతి కల్పించే అవకాశం ఉందన్నారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. భవనాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురాకపోతే పీడీఎస్యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జగజంపుల తిరుపతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు షేక్ సమీర్, ఉపాధ్యక్షుడు శివశంకర్, సహాయ కార్యదర్శి బొరే వసంత్, మండల నాయకులు మడవి సమీర్, ఫరియాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పై ఆరోపణలు అవాస్తవం

### డిసిసి అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్

ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 18, (ప్రజా జ్యోతి )రాజ్యాంగబద్ధ అధికారాలతోనే సంక్షేమ పథకాల అమలు,పేదల సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఆదిలాబాద్ డీసీసీ అధ్య క్షులు డా. నరేష్ జాదవ్ అన్నారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధమైన నిబంధనలకు లోబడి, అత్యంత పారదర్శకంగా అమ లు చేస్తోందని ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 162 కింద రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రమించి న కార్య నిర్వా హక అధికారాల పరిధిలోనే ఈ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పరిధిలోని సంక్షేమ అంశాలపై ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు) జారీ చేసి పథకాలను అమలు చేసే పూర్తి రాజ్యాంగబద్ధమైన అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ విషయానికి సంబంధించి సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన రాయ్ సాహిబ్ రామ్ జవాయ కపూర్ వర్సెస్ పంజాబ్ రాష్ట్రం తీర్పు స్పష్టమైన న్యాయ ఆధారమని గుర్తుచేశారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎగ్జిక్యూటివ్ వెల్ఫేర్ స్కీమ్స్ మాత్రమేనని, వీటిని డెలిగేటెడ్ లెజిస్లే షన్గా పరిగణించాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం శాసనసభకు సంబంధించిన ఎసెన్షియల్ లెజిస్లే టివ్ ఫంక్షన్ను తన చేతుల్లోకి తీసుకుందనే ఆరోపణలు పూర్తిగా అవగాహనా రాహిత్యంతో కూడుకున్నవని కొట్టిపారేశారు.

### ప్రజాధనంపై పూర్తి ఆర్థిక నియంత్రణ

ప్రజాధనాన్ని ఎలాంటి నియంత్రణ లేకుండా ఖర్చు చే స్తున్నారనే ఆరోపణలు వా స్తవాలకు విరుద్ధమని డా. నరేష్ జాదవ్ మండిపడ్డా రు. ఈ పథకాలకు కేటాయించే నిధులకు రాష్ట్ర బడ్జెట్ ద్వారా శాసన సభ ఆమోదం ఉంటుందని తెలిపారు. ట్రెజరీ రూల్స్, ఫైనా న్షియల్ కోడ్తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర ఆర్థిక నిబంధనలకు కట్టుబడే నిధులు విడుదల వుతాయని స్పష్టం చేశారు. ప్రతి దశలో నూ ప్రభుత్వ ఆర్థిక నియంత్రణలు, విధివి ధానాలు పాటిస్తున్నామని పేర్కొన్నారు.




### అర్హత పరిశీలన తర్వాతే లబ్ధిదారులకు సాయం

కల్యాణ లక్ష్మి, షాదీ ముబా రక్ పథకాల లబ్ధిదారుల ఎంపికలో కఠినమైన వెరిఫి కేషన్ విధానం అమలులో ఉందని ఆయన తెలిపారు. అర్హత, ఆదాయ పరిమితి, వయస్సు, ఆధార్ కార్డు, వి వాహ ధృవీకరణ తదితర అంశాల ఆధారంగా లబ్ధి దారులను ఎంపిక చేస్తున్నామ ని వివరించారు. ముఖ్యంగా వివాహ సమయానికి వధు వుకు 18 సంవత్సరాలు పూర్తి కావడం తప్పనిసరి అని తెలిపారు. ఆర్డీఓ, తహశీల్దార్ స్థాయి అధికారుల పర్య వేక్షణలో క్షేత్రస్థాయి పరిశీలన, ధృవీకరణ పూర్తయిన త ర్వాతే అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అం దుతుందని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షేమానికి అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్ర భుత్వంపై బురదజల్లే ప్రయ త్నాలను ప్రజలు నమ్మరని డా. నరేష్ జాదవ్ అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజా పాలన ది గ్విజయంగా కొనసాగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆపే కుట్రను సహించం

## కోర్టు పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పేదల పక్షాన బాధ్యత వహించాలి

### మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 18, (ప్రజా జ్యోతి )** పేదింటి ఆడబిడ్డల వివాహా నికి ఆర్థిక భరోసా కల్పిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి కారణాల తో నైనా నిలిపి వేయడం దారు ణమని మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ నాయకుడు జోగు రామన్న మండి పడ్డారు. మంగళవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యం లో నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా బిఆర్ ఎస్ పార్టీ కార్యాల యం నుంచి ప్రారంబమైన ఈ ర్యాలి కలెక్టర్ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. అనంతరం కలెక్టరేట్ వద్ద బైటాయించి పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి మహిళలతో పాటు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యం నుండి ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్ట రేట్ కార్యాలయం ముందు బయట నుంచి నిరసన వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ రోడ్డు మార్గాన్ని దిగ్బంధించారు. వాహనాలను నిలిపేశారు. ఈ సందర్భం గా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రజల్లో ఆర్థిక సంక్షోభాన్ని ప్రోత్సస్తుందని దుయ్యబ ట్టారు. హైడ్రా భూ కబ్జాలకు లాయర్లను పెట్టే కాంగ్రెస్ ప్ర భుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఎత్తివేస్తుంటే మంచి లాయర్లను పెట్టకుండా చోద్యం చూస్తూ తప్పించుకునే యత్నాలు చేస్తుందని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కేవలం ప్రభుత్వ పథకాలు మాత్రమే కాదని, పేద కుటుం బాల్లో ఆడబిడ్డ పెళ్లి సమయంలో అండగా నిలిచే సామాజిక భరోసా అని జోగు రామన్న అన్నారు. పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టి, దశల వారీగా ఆర్థిక సాయాన్ని పెంచిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ పథకాల అమలుపై హైకోర్టు మధ్యంతర ఉత్త ర్వులు వెలువడిన నేప థ్యంలో పేద కుటుంబాల్లో ఆందోళన నెలకొందని జోగు రామన్న ఆవేదన వ్యక్తం చే శారు. ప్రభుత్వం కోర్టులో తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, పథకాలు నిరాటంకంగా కొనసాగేందుకు అవసర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."కోర్టును సాకుగా చూపించి పేద సంక్షేమాన్ని పక్కన పెట్టొ ద్దు"కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేద ఆడ బిడ్డల వివాహానికి మరింత ఆర్థిక భరోసా కల్పిస్తామని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు పథకం అమలుపై అనిశ్చితి ఏర్పడటానికి ప్రభు త్వం బాధ్యత వహించాలని జోగు రామన్న అన్నారు.పథకానికి సంబంధించిన న్యాయపరమైన అంశాలను ప్రభుత్వం సమర్థవంతంగా కోర్టు ముందు వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వాని దేనని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూనే, పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే తన న్యాయ పరమైన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.పేదింటి ఆడబిడ్డ పెళ్లి తల్లి దండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో తీసు కొచ్చిన కల్యాణలక్ష్మి పథ కాన్ని బలహీన పరిచే ఏ ప్రయత్నాన్నీ బీఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు.అవసరమైతే పేద కుటుంబాలు, మహిళల తరఫున ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జోగు రామ న్న హెచ్చరించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథ కాలు కొనసాగి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రయోజనం అందే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసా గుతుందని ఆయన స్పష్టం చేశారు. పేద మహిళలకు అండగా ఉండే మహోన్నత పథకాన్ని కనుమరుగు చేసే యత్నం చేస్తే పేదల పక్షం బి ఆర్ఎస్ పార్టీ నిరసన పోరాట కార్యక్రమాలను చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య క్షులు అజయ్, ఇజగిరి నారాయణ, సాజితోద్దీన్, యూనిస్ అక్బాని, స్వరూప రాణి, బోదగం మమత, ప ర్వీన్,గంగ్రత్ రమేష్, సేవ్వా జగదీష్,వెనుగంటి ప్రకాష్, ఆత్రం వెంకటేష్, సలీమ్, అంజలి అనిల్, డాక్టర్ గౌష్, అన్నెలా వసంత్, ధర్మపాల్, బట్టు సతీష్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ జీ నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 18 (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మంగళవారం ఆదిలాబాద్ లో నిర్వహించిన టెలికాం అడ్వైజరీ కమిటీసమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా బి ఎస్ ఎన్ ఎల్ పిజిఎం వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఎం.పీ నిశాలువాతో సన్మానించారు అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని టెలికాం సంస్థ బలో పేతానికి తీసుకుంటున్న చర్యల పై పూర్తిగా సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లాలోని వివిధ గ్రామాల్లో సెల్ టవర్స్ నిర్వాహణ, నూతనంగా ఏర్పాటు చేసేందు కు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆదేదించారు. ఈ సమావేశం ఎంపీ ద్వారా నామినేట్ అయిన సలహా కమిటీ సభ్యులకు ఎం.పీ, సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో టివిసి మెంబర్లు ఎస్. కృష్ణ కుమార్, బూర రమేష్, కే.వినోద్ కుమార్, కొండ ప్రభాకర్ గౌడ్ వివిధ డివిజన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ పై ఎస్ హెచ్ జి లకు అవగాహన

సెర్ఫ్ సిఈఓ దివ్య దేవరాజన్



**దిలావర్ పూర్ , ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ).** ఈరోజు గౌరవ సెర్ప్ సిఈఓ దివ్యాంగుల ఎస్ హెచ్ జి లీడర్లతో దివ్యాంగుల పెన్షన్ ఎలా అప్లై చేసుకోవాలి ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకొని పరిష్కరించుకోవడం జరిగింది ఈ నెల 31 తారీకు వరకు సదరం సర్టిఫికేట్ ఉన్నవారు పెన్షన్ అప్లై చేసుకోవాలని వారు వివరించడం జరిగింది . టెంపరరీ సర్టిఫికేటు ఉన్నవారు తేదీ అయిపోతే మరియు కొత్తవారి కోసం స్పెషల్ క్యాంపులు నిర్వహించి సదరం సర్టిఫికెట్ పొందాలని యూ డి ఐ డి కార్డు ఉన్న సదరం సర్టిఫికెట్ ఉన్న రెండు ఉన్న రెండిట్లో ఏదైనా ఒకటి ఉన్న అప్లై చేసుకోవచ్చని వీటితోపాటు రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ఫోటో, బ్యాంక్ అకౌంట్ మొదలగు పత్రాలను ఫామ్‌తో జతపర చాలి రూరల్ ఏరియా అయితే పంచాయతీ సెక్రటరీ కి ఇవ్వాలని సూచించడం జరిగింది.

## గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ సుధాకర్



**దిలావర్ పూర్ , ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ).** దిలావార్‌పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో డిప్యూటీ కమిషనర్ సుధాకర్ మంగళవారం పర్యటించారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఎల్‌పీవో లింగయ్య, ఎంపీడీవో అరుణారాణి, ఎంపీఓ గోవర్ధన్ తదితర అధికారులతో కలిసి గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఫారం పాండ్, చేపల చెరువు, స్టీల్ బ్యాంకులను సందర్శించి వాటి నిర్వహణ, వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డస్ట్‌బిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు పలు సూచనలు చేశారుప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు గ్రామాభివృద్ధి లో ప్రజలు భాగస్వాములు కావాలని అధికారులు సూచించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులకు, సిబ్బందికి డిప్యూటీ కమిషనర్ పలు విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ విజయలక్ష్మి సర్పంచ్ తక్కల రమణారెడ్డి, ఉపసర్పంచ్ విలాస్, ఏపీఎం బోస్, ఏపీవో దివ్యారెడ్డి, టీఏలు రమణ, వెంకట్, రాములు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఆపింది కాంగ్రెస్ కాదు- కెసిఆర్ చేసిన అక్రమాలే

నిధులు లేకుండా చేసి ఇప్పుడు నిందలు వేస్తున్న బి ఆర్ఎస్ శ్రేణులు

రాష్ట్ర హైకోర్టు స్టే విధించలేదు- జాప్యాన్ని ప్రశ్నించింది

గత ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులపై బిఆర్ఎస్ శ్వేత పత్రం విడుదల చేయాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 18, (ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనను చూసి ప్రజా ప్రభుత్వంపై బురదల్లే ప్రయత్నం బిఆర్ఎస్ శ్రేణులు చేస్తున్నాయని, ప్రతి సంక్షేమ పథకం కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం మానుకోవాలని కాం గ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల తెలిపారు.గత బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి వల్లనే కోర్టు అసహనం వ్యక్తం చేసిందని, కాగ్ రిపోర్ట్ ప్రకారం 72.91 కోట్ల అవినీతి జరిగిందని దానిని కప్పి పుచ్చుకోవ దానికి బిఆర్ఎస్ నాయకులు నాటకాలు ఆడుతున్నరని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి నిధులు లేకుండా చే సి ఉదేశపూర్వకంగానే నిందలు సబబు కాదని, రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ జడ్జ్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్త ర్వులపై డివిజన్ బెంచ్కు అప్పీలకు వెళ్ళనుందని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పారదర్శకంగా, జవా బుదారీతనంగ తీర్చిదిద్దుతూ అర్హులైన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు 30 రోజుల్లో అందే విధంగా రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. స్థానిక ఆదిలాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బోథ్ శాసనసభ్యులకు దమ్ముంటే గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఇచ్చిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పై శ్వేత పత్రం విడుదల చేయాలని సవాలు విసిరారు. అర్హులకు అందుతున్న సంక్షేమ ఫలాలపై రాజకీయం చేయడం మానేసి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి సహకరించాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు భోజన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎల్మ వినయ రెడ్డి, బోథ్ మండల సర్పంచులు అడప నవీన్, పెండూర్ పృథ్వీరాజ్, మైల నారాయణ, బోథ్ వ్య వసాయ మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్మన్ బోడ్డు గంగారెడ్డి, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, సీనియర్ నాయకులు షేక్ అబూద్, మహమ్మద్, రహీ ముద్దీన్, యువనాయకులు అలపాటి అచ్చుతానంద రెడ్డి, మడావి జలపతి, తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నసేవలో బీజేపీ ఛీఫ్ నితిన నబిన్

**సింహాచలం :** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. అధ్యక్షుడు నితిన్ అభిన్ తో పాటు, రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు దర్శనం చేసుకున్నారు. వారికి అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. నితిన్ నబిన్ గర్భగుడిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కప్ప స్తంభం ఆలింగణం, వేద ఆశీర్వచనం జరిగిన తరువాత ఈవో అయనను అప్పన్న జ్ఞాపిక, శాలువాతో సన్మానించారు.

## భద్రతా ప్రమాణాల ఉల్లంఘన..

## భద్రాచలం కేఫ్పై ఊ-ఈయా తనిఖీలు

జూబ్లీహిల్స్లోని భద్రాచలం కేఫ్లో ఆహార భద్రత, పరిశుభ్రత నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూశాయి. ఆన్లైన్లో వచ్చిన ఫిర్యాదు మేరకు ఊ- ఈయా బృందం, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారి కె. మౌలిక సమన్వయంతో తనిఖీలు నిర్వహించింది.తనిఖీల్లో కేఫ్లో ఈఊాంఎ లైసెన్సును ప్రదర్శిం చకపోవడం, తగినంత వెలుతురు లేకపోవడం, చెత్తబుట్టలకు మూతలు లేకపోవడం గుర్తించారు. ఈగల నివారణకు ఫ్లై ట్రాప్స్ ఏర్పాటు చేయకపోవడంతో పాటు వాషింగ్ ఏరియాకు సరైన విభజన లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు.ఆహారం తయారు చేసే సిబ్బందికి వైద్య పరీక్షల రికార్డులు, పెస్ట్ కంట్రోల్, స్టాక్ రిజిస్టర్లు అందుబాటులో లేవని తేలింది. ఆహార పదార్థాలను సక్రమంగా మూతపెట్టకపోవడం, లేబులింగ్ చేయకపోవడం, వంటగదిలో పరిశుభ్రత లోపించడంపై అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు.తనిఖీల్లో గుర్తించిన ఉల్లంఘనలను నమోదు చేసిన అధికారులు.. కేఫ్ బాధ్యుడిని తదుపరి చర్యల నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారికి అప్పగించారు. వర్తించే ఆహార భద్రత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

## కేసముద్రం మండలం అర్పణపల్లిలో పులి కలకలం

**మహబూబాబాద్ :** కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో పులి సంచరించిందంటూ వస్తున్న వార్తలతో కలకలం చోటు చేసుకుంది. గ్రామస్తుల తోపాటు, సమీప గ్రామాల ప్రజలలో కూడా భయాందోళన నెలకొంది. అర్పణపల్లి గ్రామానికి చెందిన రైతు గండికోట కుమార్ తన పొలం వద్ద పులిని ప్రత్యక్షంగా చూసినట్లు చెపుతున్నాడు.

## తిరుపతి సబ్రిజిస్ట్రార్ ఆఫీసులో ఏసీబీ సోదాలు..

రూ.2.48 లక్షల నగదు స్వాధీనం

**తిరుపతి :** తిరుపతిలోని సబ్రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసులు సిబ్బందితో కార్యాలయానికి చేరుకుని సోదాలు చేపట్టారు. దీంతో సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లలో కలకలం రేగింది. కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు లెక్కల్లో చూపని రూ.2.48 లక్షల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదు వివరాలకు సంబంధించి సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీదేవిని విచారించారు. నగదుతోపాటు కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ రికార్డులను, సంబంధిత దస్తావేజులను, నగదు లావాదేవీలకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఏసీబీ తనిఖీలు కొనసాగుతుండడంతో కార్యాలయానికి వచ్చిన డాక్యుమెంట్ రైటర్లు ఆందోళనకు గురయ్యారు. దీంతో వీరిని కూడా విచారిస్తున్నట్లు సమాచారం. డీఎస్పీ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ అవినీతి ఫిర్యాదులు రావడంతో తనిఖీలు జరిపామన్నారు. అన్ అకౌంటెడ్గా ఉన్న రూ2.48లక్షలను స్వాధీనం చేసుకున్నామని, సోమవారం జరిగిన 42 రిజిస్ట్రేషన్లను కూడా పరిశీలిస్తున్నామన్నారు

## దొరవాదం వైపు వెలుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

కాంగ్రెస్ నేతల ఆరోపణ

**మేడ్చల్ :** పీర్జాదిగూడలో పోచారం, పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేష్, తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్లో చేరిన తర్వాత ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ బహుజనవాదాన్ని వీడి దొరవాదం వైపు వెళ్లారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ నేతలపై ప్రవీణ్కుమార్ చేసిన ఆరోపణలు నిరాధారమని, రాజకీయ విమర్శలు చేస్తే సమాధానం ఇస్తామని, వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిపైనా కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా సమస్యల కంటే ఆస్తులు, వ్యాపారాలపైనే ఆయనకు ఎక్కువ శ్రద్ధ ఉందని ఆరోపించారు.

## ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తా నని నమ్మించి రూ.2.16 లక్ష లు మోసం

రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు

బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలి

ఆదిలాబాద్ ఇన్చార్జి డి ఎ స్పి స్పెషల్ బ్రాంచ్ డీ ఎ స్పీ ఎన్. వెంకట నర్సయ్య మోసానికి పాల్పడిన ఘట నపై నిందితుని పై మావల పోలీస్ స్టేషన్ లో కేసు

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 18, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ ఇన్చార్జ్ డిఎస్పి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. వెంకట నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ పట్టణంలోని మణి పూర్ కాలనీకి చెందిన మెస్రం లక్ష్మణ్కు 2023 సంవ త్సరంలో తన మేనమామ ద్వారా నార్నూర్ మండలం ముల్కుగూడకు చెందిన చాకటి లింబారావుతో పరిచయం ఏర్పడింది. తనకు సీనియర్ రాజకీయ నాయకులతో పరిచయాలు, రాజకీయ పలుకుబడి ఉందని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించగ లనని లింబారావు బాధితు డిని నమ్మించాడు.ఉద్యోగం ఇప్పించేందుకు మొత్తం రూ. 6.50 లక్షలు ఖర్చవుతాయని, ముందుగా రూ.2.50లక్షలు చెల్లించాలని, ఉద్యోగం వచ్చిన తర్వాత మిగిలిన మొత్తాన్ని చెల్లించవచ్చని నింది తుడు చెప్పడంతో బా ధితుడు అతని మాటలను నమ్మాడు. ఈ క్రమంలో బాధితుడు విడతలవారీగా మొత్తం రూ.2,16,000 చెల్లించాడు. డబ్బులు తీసుకున్న అనంతరం ఉద్యోగం ఇప్పిస్తానంటూ నిందితుడు పలుమార్లు కాలయాపన చేశాడు. అనంతరం బాధితుడు తనకు ఉద్యోగం అవసరం లేదని, తాను చెల్లించిన రూ.2,16,000 తిరిగి ఇవ్వాలని కోరగా డబ్బులు లేవంటూ సమాధానం చెప్పడంతో పాటు బెదిరింపులకు పా ల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫోన్ నంబర్ను బ్లాక్ చేసి, అతడిని తప్పించుకుని తిరుగుతు న్నట్లు ఫిర్యాదు అందింది.బాధితుడి ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 562/2026, సెక్షన్ 420 ఐపీసీ కింద మా వల పోలీస్ స్టేషన్ లో ఇ న్స్పెక్టర్ బీడీ ప్రేమ్ కుమార్ కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని గతంలో నార్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని, రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని, పలుకుబడి ఉప యోగించి ఉద్యోగాలు ఇప్పి స్తామని చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేసినట్లయితే బాధితులు భయ పడకుండా, నిర్భయంగా సమీపంలోని పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. వెంకట నర్సయ్య సూచించారు. ఇలాంటి మోసాలకు గురైన బాధితులు ముందుకు వచ్చి పోలీసులకు సమాచారం అందిస్తే, వారి వివరాలను చట్టపరమైన పరిధిలో గోప్యంగా ఉంచి ఫిర్యాదులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్ర భుత్వ ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తుల మాటలను నమ్మ వద్దని, ఎటువంటి అక్రమ చెల్లింపులు చేయవద్దని పోలీసు శాఖ ప్రజలకు సూచించింది.

## వృద్ధాప్య, బీడీ కార్మికుల పింఛన్లు ఇవ్వరా

**ఖానాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇటీవల కొత్త పెన్షన్లలో భాగంగా ఒంటరి మహిళ, విడవ, వికలాంగుల, డయాలసిస్ పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటించడం హర్షనీయమైనప్పటికీ, వృద్ధాప్య బీడీ కార్మికుల పెన్షన్లుకు అవకాశం కల్పించకపోవడం శోచనీయమని ఆరోపిస్తున్నారు ఈ మేరకు నిర్మల్ జిల్లా తో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలో వృద్ధులు బీడీ కార్మికులు దరఖాస్తు చేసుకుందామంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రెండింటికి దరఖాస్తులు స్వీకరించడం లేదంటూ సంబంధిత మున్సిపల్ మండల ప్రజాపరిషత్ గ్రామపంచాయతీ పాలనాధికారులు తెలపడంతో నిరాశకు లోనవుతున్నారు పెన్షన్లలో తిరిగి వృద్ధులకు బీడీ కార్మికులకు అవకాశాలు కల్పించాలని అర్హులైన లబ్ధిదారులు కోరుతున్నారు

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నీట్ 2027 లాంగ్ టర్మ్ శిక్షణకు దరఖాస్తుల జిల్లా కో ఆర్డినేటర్ లలిత కుమారి

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 18, (ప్రజా జ్యోతి )** 2026--27 విద్యా సంవత్సరానికిగాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న లాంగ్ టర్మ్ నీట్ శిక్షణ కోసం ఆసక్తి అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయని టి జి ఎస్ డబ్లుఆర్ ఈ ఐ సొసైటీ ఆదిలాబాద్ జిల్లా, డిసి ఓ ఎమ్ లలిత కుమారి ఒక ప్రకటనలో తెలియజేశారు. హైదరాబాద్‌లోని టిజిఎస్ డబ్లుఆర్ ఫౌండేషన్ సీఓఈ చిలుకూరులో బాలురకు, మహేంద్ర హిల్స్ ఫౌండేషన్ సీఓ ఈ బాలికలకు ఉచిత నీట్ శిక్షణ ఇవ్వబడుతుందని, డి సి ఓ తెలిపారు. బా లురుకు 100 సీట్లు, బాలికలకు 100 సీట్లు చొప్పున ఉన్నాయని వివరించారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసు కునేందుకు 2025 26 వి ద్యా సంవత్సరంలో, ఏదేని విద్యాలయములో ఇంటర్మీ డియట్ (బిపిసి) చదివి, ఉత్తీర్ణులైన, నీట్ 2026లో ఉత్తీర్ణులైన అన్ని కేటగిరీల (ఎస్సి, ఎస్టీ, ఓబిసి, ఈ డబ్లు ఎస్ ) విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే అర్హులని ఆమె పేర్కొన్నారు.అర్హత కలిగిన విద్యార్థులు వెబ్ సైట్‌ను సందర్శించి నోటిఫికేషన్ పూర్తి వివరాలు, దరఖాస్తు విధానాన్ని పొందగలరని అన్నారు. వెబ్‌సైట్ నుండి దరఖాస్తు నింపి, అన్ని ధ్రువపత్రా లను జతపరిచి, తదుపరి సంబంధిత డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ (డిసి ఓ) ఆదిలాబాద్ కు నిర్ణీత గడువులోగా సమర్పించ వలసి ఉంటుందని



తెలిపారు.దరఖాస్తులు చేసుకునేందుకు ఎటువంటి ఫీజు లేదని దరఖాస్తులను చేసుకోవ డానికి 22.08.2026 చివరి తేదీ అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్ణీత గడువులోగా ఆదిలాబాద్‌లోని డిసిఓ కార్యాల యంలో దరఖాస్తు చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ ఎం, లలిత కుమారి కోరారు.

## హుమ్రా యాత్రకు భయలు దేరిన కుటుంబాన్ని ఘనంగా సాగనంపిన గ్రామస్తులు



**సిరికొండ, ఆగష్టు 18, (ప్రజా జ్యోతి )** సిరికొండ మండల కేంద్రం నుండి పవిత్ర హుమ్రా యాత్రకు భయలు దేరిన ప్రముఖ పాత్రికేయుని కుటుంబ సభ్యులను మంగళవారం గ్రామస్తులు ఘణంగా సాగ నంపారు. ఒక ప్రముఖ ధిన పత్రికలో విలేకరిగా పని చేస్తున్న ఎండి రసూల్ పా షా తన కుటుంబ సభ్యులతో కలిసి ఫవిత్ర హుమ్రా ధర్మనంకు సిరికొండ నుంచి పయనమయ్యారు. ఈసందర్భంగా గ్రామస్తులు వారికి హృదయపూర్వక శుభాకాంక్షల తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించి సాగనంపారు. హుమ్రా యాత్ర సుఖ సంతో షాలతో, ప్రశాంతంగా విజయ వంతంగా సాగాలని ఆ కాంక్షించారు. వీరిని సాగ నంపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంచం రాజమణి, లక్ష్మన్, సిరికొండ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేఖ్ ఇమామ్, రాజన్న, ఎస్ కె భషీర్, సర్పంచ్ బొడ్డు దత్తాద్రి, సోన్ పల్లి సర్పంచ్, సిరికొండ ఉప సర్పంచ్ తోకల రాజు, పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాదవ్ పటేల్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు డబ్బు పిచ్చిపట్టింది

**భూక్జాలకు పాల్పడుతున్నాడు కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం ఆదిలాబాద్ నుండి తరిమి కొట్టే రోజులు దగ్గర పడుతున్నాయి**

**పాయల్ ను వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ దక్కకుండా చిత్తుగా ఓడిస్తాం అంతా కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తాం పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరిక**

**ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు డబ్బు పిచ్చి పట్టిందని, అడ్డ గోలుగా భూ కబ్జాలకు పాల్పడుతున్నా రని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీ నివాస రెడ్డి విమర్శించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన చే రికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు భీమనవేణి రాములు యాదవ్, రవీందర్ యాదవ్, పొచ్చారెడ్డి, వినోద్ రెడ్డి, స్వామి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ రూరల్ మండలం తంతోలి గ్రామం నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కంది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగ తించారు. సోమవారం కూడా పట్టణంలోని 13వ వార్డు నుండి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన మసూద్ తో పాటు మహమూద్ సమీర్ పార్టీలో చేరారు. ధనదాహంతోనే ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూకబ్జాలకు పాల్పడు తున్నారని కంది శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. ఇటీవలే తన బార్య పేరు పై కోట్ల రూపాయల విలువ చేసే 11ప్లా ట్లను బహుమతిగా ఇచ్చారన్నారు. ఎవడబ్బ సొమ్మని గిఫ్టుగా ఇచ్చారని ప్రశ్నించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తలకిందులుగా తపస్సు చేసినా ఆయన గెలవరని, డిపాజిల్ కూడా దక్కకుండా చిత్తుచిత్తుగా ఓడించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ గడ్డపైనుండి ఆయనను తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను తాము ఇస్తున్నట్టుగా ప్రచారం చేసు కోవడం సిగ్గు చేటన్నారు. మోస పూరిత వాగ్దానాలతో ఆదిలాబాద్ ప్రజలను బీజే పీ వంచించిందన్నారు.ఎంపీ ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపిస్తే ఆదిలాబాద్‌కు ఏంచేసా రని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలో ప్రభుత్వానికి క్రెడిట్ దక్క కుండా తామే ఇస్తున్నట్టుగా ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు.పని చేసే ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలు తగిన గుణ పాఠం చెప్తారన్నారు. సీసీఐ పునరుద్ధర ణలో



ఎమ్మెల్యే చేతకాని తనంతో పూర్తిగా ఫెయిల్ అయ్యారని విమర్శించారు. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ భూ సేకరణలో ఎవరికీ అన్యాయం జరగదన్నారు. ప్రభుత్వం ఇందుకోసం భారీగా నిధులు కేటాయించిందన్నారు. కేంద్రంతన వాటా నిధులను వెంటనే విడుదల చేసి ఎయిర్ పోర్ట్ పనులు వేగ వంతం అయ్యేలా కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. పార్టీ బలోపేతమే తన లక్ష్యమ న్నారు.అంతా కలిసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు.ఇందిరమ్మ ఇండ్లు అన్ని గ్రామాలకు అందించామన్నారు. నేటితరం యువ త ఆదిలాబాద్ గడ్డ పౌరుషాన్ని చూపించాలని పని చేసే తమ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. అంతా అన్నదమ్ముల్లా కలిసి పని చేద్దామన్నారు. ఎన్ని సమ స్యలున్నా కూర్చుని పరిష్కరించుకుందామన్నారు.వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అంతా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. మీ ఆశీర్వాదమే తనకు తన కుటుంబానికి ఎంతో బలమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, నా యకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.